

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


నిజమైన కామెడీ జాతి రత్నాలు

వైసీపీ ఎంపీలు.




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 213 పేజీలు - 08 వెల - 05/-

గురువారం 30-07-2026




## ఏపీ యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగాలపై ఒప్పందాలు

- ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీ రంగాలపై ప్రధానంగా చర్చలు
- రాష్ట్రంలో పారిశ్రామిక అనుకూల విధానాలను వివరించిన ముఖ్యమంత్రి
- ఏపీ యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలపై కీలక ఒప్పందాలు
- తయారీ, సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారానికి అంగీకారం

ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తైవాన్‌కు చెందిన పలు దిగ్గజ కంపెనీలు ఆసక్తి చూపాయి. ఈ మేరకు తైవాన్ పారిశ్రామిక ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం బుధవారం అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ లతో వేర్వేరుగా సమావేశమైంది. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఐటీ, అధునాతన తయారీ రంగాల్లో ఏపీతో భాగస్వామ్యం పెంచుకోవడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు. డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్‌క్యూ, సీటీబీసీ బ్యాంక్, డైమెర్కో, మాస్టర్ హిల్, శాండ్ సన్, జిలీ కన్‌స్ట్రక్షన్స్ వంటి పలు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ బృందంలో ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు అందుబాటులో ఉన్న సానుకూల వాతావరణాన్ని వారికి వివరించారు. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, పోర్టులు, విమానాశ్రయాలు, పటిష్టమైన రోడ్లు, రైలు మార్గాల ద్వారా బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను రాష్ట్రం కలిగి ఉందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఎగుమతి ఆధారిత పరిశ్రమలపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు విధానపరమైన స్థిరత్వం, వేగవంతమైన అనుమతులు, పూర్తిస్థాయి ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

మిగతా 2లో

## బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఎప్పటికీ క్షమాపణ చెప్పను: రాహుల్ గాంధీ

అమిత్ షాపై రాహుల్ గాంధీ మరోసారి ఆరోపణలు



- క్షమాపణ చెప్పబోనని స్పష్టీకరణ
- విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారని ఆరోపణ
- మేకులున్న లాఠీలు, షాక్ బ్యాటన్ల ప్రస్తావన
- రాహుల్ ఆరోపణలను ఖండించిన కేంద్రం

లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పేందుకు కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాకరించారు. జంతర్‌మంతర్‌లో నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాత్ర ఉందన్న ఆరోపణలను మరోసారి పునరుద్ఘాటించారు. "అమిత్ షానే ఆదేశాలు ఇచ్చి ఉండాలి.. లేకపోతే ఏం జరుగుతోందో ఆయనకు తెలియకపోయి ఉండాలి" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ సమావేశం వాయిదా పడిన తర్వాత కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడారు. క్షమాపణ చెబితే ప్రసంగం కొనసాగించేందుకు అవకాశం ఇస్తామని తనకు చెప్పారని, కానీ బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు తాను ఎప్పటికీ క్షమాపణ చెప్పబోనని స్పష్టం చేశారు.

మిగతాది 2లో

## భూకబ్జా కేసు.. పోలీసు విచారణకు హాజరైన తమ్మినేని

- రూ. 4 కోట్ల విలువైన భూకబ్జా కేసులో విచారణకు హాజరు
- శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు
- బెయిల్ రాకపోవడంతో పరారీలోనే ఉన్న తమ్మినేని కుమారుడు



రూ.4 కోట్ల విలువైన భూకబ్జా కేసులో మాజీ స్పీకర్, వైసీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. హైకోర్టు ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 10 గంటలకు ఆయన పోలీసుల ముందు విచారణకు రాగా, అధికారులు ఆయనను సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. ఈ కేసు వివరాల్లోకి వెళితే... బతికున్న భూ

మిగతాది 2లో

## ఇరాక్‌పై అమెరికా, సౌదీ సంయుక్త దాడులు

● ఇరాక్‌లో ఇరాన్ అనుకూల గ్రూపులపై అమెరికా, సౌదీ అరేబియా వైమానిక దాడులు ● డ్రోన్ దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యలని ప్రకటించిన అమెరికా సెంట్రల్ కమాండ్ ● ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులను విజయవంతంగా అడ్డుకున్న అమెరికా బలగాలు ● పశ్చిమాసియాలో 20కి పైగా అమెరికా యుద్ధ నౌకల మోహరింపు





పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. తమ సైనికులు, సౌదీ అరేబియా ఇంధన వనరులే లక్ష్యంగా ఇరాన్ అనుకూల గ్రూపులు జరిపిన డ్రోన్ దాడులకు ప్రతిగా అమెరికా,

## తెలంగాణలో 7,437 ఉద్యోగాలకు నోటిఫికేషన్

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, తేదీలు త్వరలో ప్రకటన

- తెలంగాణలో పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో భారీగా ఖాళీల భర్తీ
- దరఖాస్తుకు ముందే వైద్య పరీక్షలు చేయించుకోవాలని అభ్యర్థులకు సూచన

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 7,437 పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి (యూ్రా=దీ) బుధవారం నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసింది. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (స్రాఫీ), ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్, జైళ్లు,

మిగతాది 2లో

## తూర్పు కనుమల్లో కొత్తగా గుర్తించిన అరుదైన మొక్క



- టక్రోటన్ ఉబ్బలమడుగుయెన్సిస్టగా నామకరణం చేసిన పవన్ కల్యాణ్
- తిరుపతి జిల్లా ఉబ్బలమడుగు జలపాతం సమీపంలో ఆవిష్కరణ
- అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జాతిగా వర్గీకరించిన పరిశోధకులు



తూర్పు కనుమల్లో తాజాగా గుర్తించిన ఒక అరుదైన మొక్క జాతికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ-పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. తిరుపతి జిల్లాలోని సుప్రసిద్ధ ఉబ్బలమడుగు జలపాతం సమీపంలో ఈ మొక్కను కనుగొన్న నేపథ్యంలో, ఆ ప్రాంత విశిష్టతను ప్రతిబింబించేలా దీనికి 'క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్' అని పేరు పెట్టారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీసీసీఎఫ్) పి.వి. చలపతి రావు నేతృత్వంలోని బృందం, ఉబ్బలమడుగు పరిసరాల్లోని కంబకం కొండల్లో చేపట్టిన విస్తృత పరిశోధనలో ఈ మొక్క వెలుగుచూసింది.

మిగతాది 2లో

## ఈ20తో ఇంజిన్‌కు ఇబ్బంది లేదన్న కేంద్రం

- 2016కు ముందు కొన్ని వాహనాల్లో స్వల్ప మార్పులు అవసరం కావచ్చన్న గడ్కరీ
- ఇంజిన్లలో మార్పులు అవసరం లేదన్న అధ్యయనాలు
- ఈ20తో ఇంజిన్ల పనితీరులో పెద్ద మార్పులు లేవని వెల్లడి



ఈ20 పెట్రోల్ తో వాహనాలకు ఎలాంటి ఇబ్బంది లేదని చెబుతూ వస్తున్న కేంద్రం తాజాగా కీలక ప్రకటన చేసింది. ఈ20 వాడాలంటే 2016కు ముందు తయారైన కొన్ని వాహనాల్లో మాత్రమే స్వల్ప మార్పులు అవసరమవుతాయని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. ముఖ్యంగా 2005 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన బీఎస్-3

మిగతాది 2లో

## ఆదోనికి 'లోకేష్' ఆగమనం.. జనజాతరగా స్వాగతం!

● అభినందనల వెల్లువ.. కోలాహలంగా హెలిప్యాడ్ ప్రాంగణం ● ఘనంగా ఆహ్వానించిన మంత్రి టి.జి.భరత్, కలెక్టర్, ఎస్పీ ఌ కూటమి నాయకులు



ఆదోని పల్లె వెలుగు : రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి (హెచ్ఆర్‌డీ), ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదోని పర్యటన అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. బుధవారం ఆదోనికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు జిల్లా ఉన్నతాధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికాయి.

మిగతాది 9లో

**హెలిప్యాడ్ వద్ద కోలాహలం:**

పర్యటనలో భాగంగా స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలిప్యాడ్ వద్దకు మంత్రి నారా లోకేష్ హెలికాప్టర్‌లో చేరుకున్నారు. హెలికాప్టర్ ల్యాండ్ కాగానే పరిసర ప్రాంగణమంతా నాయకులు, కార్యకర్తల ఈలలు, కేరింతలతో మారుమోగింది. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పోటీపడి మంత్రికి పూలబొకేలు



## రైతులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

- పొగాకు రైతులకు కేజీకి రూ.20 సాయం.. 94 మిలియన్ కేజీల కొనుగోలుకు చర్యలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.188 కోట్లతో రైతులకు అండగా నిలుస్తున్నాం
- రైతులకు ఉపయోగపడే నిర్మాణాత్మక సలహాలు ఇస్తే స్వాగతిస్తాం.. జగన్ రైతులకు మంచి

# ఇరాక్‌పై అమెరికా, సౌదీ సంయుక్త దాడులు

సౌదీ అరేబియా ఇంధన వనరులే లక్ష్యంగా ఇరాన్ అనుకూల గ్రూపులు జరిపిన డ్రోన్ దాడులకు ప్రతిగా అమెరికా, సౌదీ అరేబియా బలగాలు సంయుక్త దాడులు చేపట్టాయి. తూర్పు ఇరాక్‌లోని ఇరాన్ మద్దతున్న గ్రూపులకు చెందిన స్థావరాలపై మంగళవారం వైమానిక దాడులు జరిపినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఒక ప్రకటనలో తెలిపింది.

గత 72 గంటల్లో ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఆదేశాలతో 30కి పైగా డ్రోన్ దాడులు జరిగాయని, వాటికి బదులుగానే ఈ ఆపరేషన్ చేపట్టామని సెంట్‌కామ్ పేర్కొంది. అమెరికా, సౌదీ యుద్ధ విమానాలు ఈ దాడుల్లో పాల్గొన్నాయని, ఇరాన్ అనుకూల గ్రూపులు ఆయుధాలను నిల్వ ఉంచే ప్రదేశాలు, లాజిస్టిక్స్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని వివరించింది. అయితే, ఈ దాడుల్లో జరిగిన నష్టం లేదా ప్రాణనష్టం వివరాలను సెంట్‌కామ్ వెల్లడించలేదు.

ఇదే సమయంలో, పశ్చిమాసియాలోని అమెరికా బలగాలపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో దాడికి యత్నించిందని సెంట్‌కామ్ వెల్లడించింది. ఇరాన్ నుంచి ప్రయోగించిన అన్ని క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నాయని, తమ బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని స్పష్టం చేసింది. 2026 ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ మధ్య కాలంలో ఇరాన్ అనుకూల గ్రూపులు అమెరికా పౌరులు, ఆస్తులపై 600కు పైగా దాడులకు ప్రయత్నించాయని సెంట్‌కామ్ గుర్తుచేసింది. "ఐఆర్‌జీసీ, దాని ఉగ్రవాద ప్రాక్సీ గ్రూపులు ఈ దాడులను వెంటనే నిలిపివేయాలి, లేదంటే అమెరికా సైన్యం నుంచి మరిన్ని ప్రతిస్పందనలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించింది. మరోవైపు, మధ్యప్రాచ్యంలో 20కి పైగా అమెరికా యుద్ధనౌకలు సైనిక కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నాయని సెంట్‌కామ్ తెలిపింది. ఇరాన్‌పై 'స్టీల్ వాల్ దిగ్బంధం'ను కఠినంగా అమలు చేస్తున్నట్లు, ఇందులో భాగంగా జులై 28 నాటికి 18 వాణిజ్య నౌకలను దారి మళ్లించినట్లు పేర్కొంది.

# ఈ20తో ఇంజిన్‌కు ఇబ్బంది లేదన్న కేంద్రం

ముందు తయారైన కొన్ని వాహనాల్లో మాత్రమే స్వల్ప మార్పులు అవసరమవుతాయని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. ముఖ్యంగా 2005 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన బీఎస్-3 ప్రమాణాల వాహనాల్లోని కొన్ని రబ్బరు భాగాలు, గ్యాస్కెట్లను మార్చాల్సి రావచ్చని రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. సాధారణ సర్వీసింగ్‌లోనే ఈ మార్పులు చేయవచ్చని స్పష్టం చేశారు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, డెహ్రాడూన్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం, సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరర్స్, ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన అధ్యయనాల్లో కార్లు, ద్విచక్ర వాహనాల ఇంజిన్లలో ఎలాంటి మార్పులు అవసరం లేదని తేలిందని మంత్రి చెప్పారు. ఈ20 పెట్రోల్‌తో పాత వాహనాల పనితీరులో గణనీయమైన మార్పులు లేదా అసాధారణ అరుగుదల కనిపించలేదని వెల్లడించారు. డ్రైవింగ్ సామర్థ్యం, స్టార్ట్ అయ్యే విధానం, లోహ భాగాలు, ప్లాస్టిక్ భాగాల పనితీరు వంటి అంశాల్లో కూడా ఎలాంటి సమస్యలు గుర్తించలేదని గడ్కరీ తెలిపారు. ఈ20 పెట్రోల్ వాడటం వల్ల మైలేజ్ తగ్గుతుందనే అభిప్రాయాన్ని కూడా ఆయన తోసిపుచ్చారు. వాహనం మైలేజ్ అనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని, ఈ20 పెట్రోల్‌ను మాత్రమే కారణంగా చెప్పలేమని ఆటోమొబైల్ తయారీ సంస్థలు, పరీక్షా సంస్థలు స్పష్టం చేసినట్లు వివరించారు.

2020లో నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన అంతర్‌శాఖ కమిటీ ఇథనాల్ మిశ్రమ ఇంధనంపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక ఇచ్చిందని మంత్రి తెలిపారు. ఇంజిన్ పనితీరు, ఇంధన వ్యవస్థ, మన్నిక, కాలుష్య ఉద్గారాలు, ఇంధన సామర్థ్యం వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే ఈ20 పెట్రోల్‌ను దశలవారీగా అమలు చేశామని చెప్పారు. బ్రెజిల్ వంటి దేశాల్లో దశాబ్దాలుగా ఇంకా ఎక్కువ ఇథనాల్ మిశ్రమ ఇంధనాన్ని విజయవంతంగా వినియోగిస్తున్నారని గుర్తు చేశారు.

# రైతులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

అమరావతి, జూలై 29:లి మిత్రపక్షంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. రాజకీయ నాయకుడిగా రైతుల శ్రేయస్సు కోరుకోవడం ప్రధాన లక్షణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతులకు మేలు చేసే సహేతుకమైన, నిర్మాణాత్మకమైన సలహాలను ఏ రాజకీయ పార్టీ నుంచి వచ్చినా ప్రభుత్వం తప్పకుండా స్వాగతిస్తుందని తెలిపారు. అయితే ప్రభుత్వం రైతుల సమస్యలపై సక్రమంగా స్పందిస్తూ, వారికి అండగా నిలుస్తున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టడం సరికాదని హితవు పలికారు.

పొగాకు రైతులను గతంలోనూ.. ఇప్పుడూ.. సక్రమంగా ఆదుకున్నది తెదేపా, కూటమి ప్రభుత్వాలేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. 2014-15లో తొలిసారిగా ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు కేజీకి రూ.20 చొప్పున ఆర్థిక సాయం అందించి రైతులను ఆదుకున్నామని గుర్తు చేశారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 11 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని గుర్తించి గతంలో హెచ్‌డీ బర్లీ పొగాకును 25 మిలియన్ కేజీల మేర రూ.270 కోట్లతో కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామని మంత్రి తెలిపారు. రైతు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం బాధ్యతగా స్పందించాలన్నదే తమ విధానమని స్పష్టం చేశారు.

ప్రస్తుతం అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులు, బ్రెజిల్, టాంజానియా వంటి దేశాల నుంచి తక్కువ ధరలకు పొగాకు అందుబాటులో ఉండటం, అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అచ్చెన్నాయుడు వివరించారు. ఈ పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, మరోవైపు పొగాకు వ్యాపారులు, కంపెనీలపై ఒత్తిడి తీసుకొచ్చి రైతుల నుంచి కొనుగోళు జరిగేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు కూడా ప్రభుత్వం చేసిన ప్రయత్నం సఫలీకృతమైందని చెప్పారు.

ఎన్ని ఆర్థికపరమైన ఒత్తిళ్లు, ఇబ్బందులు ఉన్నప్పటికీ కేంద్రాన్ని ఒప్పించి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పొగాకు రైతులకు కేజీకి రూ.20 చొప్పున సాయం అందించేలా చర్యలు చేపట్టాం. 94 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలుకు రూ.188 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం చేశాం. అతి కొద్ది రోజుల్లోనే ఈ ప్రక్రియను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఎఫ్‌సీవీ పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి టొబాకో బోర్డు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిరోజూ రైతుల సమస్యలను సమీక్షిస్తూ, ప్రత్యేకంగా దృష్టి సారించి తగిన ఆదేశాలు ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ, కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సంప్రదింపుల ఫలితంగానే రైతులకు రూ.188 కోట్ల సాయం అందించే స్థాయికి చేరుకున్నామని స్పష్టం చేశారు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఇన్ని చర్యలు తీసుకుంటుంటే జగన్‌మోహన్ రెడ్డికి ఇవేవీ కనిపించడం లేదా? అని మంత్రి ప్రశ్నించారు. నెగిటివ్ స్టేట్‌మెంట్ల ద్వారా మార్కెట్‌ను ప్రభావితం చేసి, రైతుల్లో ఆందోళన పెంచేలా వ్యవహరించడం వల్ల రైతులకే నష్టం జరుగుతుందని అన్నారు. తన వ్యాఖ్యల వల్ల రైతులు మరింత డిస్ట్రెస్‌లోకి వెళ్లే ప్రమాదం ఉందని, కనీసం ఆ విషయమైనా జగన్‌మోహన్ రెడ్డి ఆలోచించాలని సూచించారు. రైతులకు మంచి చేసే నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలని, అంతే తప్ప రైతులను మరింత ముంచేలా నెగిటివ్ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు హితవు పలికారు. జగన్‌మోహన్ రెడ్డి రైతులకు మంచి చేసే పని చేయాలి.. రైతులను మరింత నష్టాల్లోకి నెట్టేలా చేసే వ్యాఖ్యలకు స్వస్తి పలకాలి అని మంత్రి సూచించారు

# ఏపీ యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగాలపై ఒప్పందాలు

భారత్‌లో తమ దేశ సంస్థలు ఇప్పటికే తయారీ రంగంలో కీలకంగా ఉన్నాయని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కార్యకలాపాలు విస్తరించేందుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నామని తైవాన్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి తెలిపారు. తయారీ రంగం, సాంకేతికత, పారిశ్రామికాభివృద్ధిలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఇరుపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి.

మంత్రి లోకేశ్ తో నైపుణ్యాభివృద్ధిపై చర్చలు

అనంతరం ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ తో తైవాన్ ప్రతినిధి బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సమావేశంలో ప్రధానంగా మానవ వనరుల అభివృద్ధి, ఏపీ యువతకు నైపుణ్యాల కల్పనపై చర్చించారు. తైవాన్ తయారీ, సాంకేతిక రంగాల్లోని ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతకు అవసరమైన శిక్షణ, ఉన్నత విద్యా భాగస్వామ్యంపై లోకేశ్ వారితో విస్తృతంగా మాట్లాడారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీ, ప్రిసిషన్ ఇంజనీరింగ్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్ వంటి హై-స్కిల్ రంగాలలో పరస్పర సహకారానికి నిర్ణయించారు.

ఈ సందర్భంగా ప్రపంచ స్థాయి నైపుణ్య గ్రిడ్‌ను నిర్మించడం, యువతకు మాండరిన్ భాషలో శిక్షణ, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సర్టిఫికేషన్, ఇంటర్న్‌షిప్‌లు, విద్యార్థి-ఫ్యాకల్టీ మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలపై కూడా చర్చలు జరిగాయి. ఏపీ, తైవాన్ మధ్య సంబంధాలలో ఈ సమావేశాలు ఒక కీలక మైలురాయిగా నిలవనున్నాయి. పారిశ్రామిక పెట్టుబడులతో పాటు, నైపుణ్యం కలిగిన మానవ వనరులను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది: కవిత

- సింగరేణికే బొగ్గు బ్లాకులు కేటాయించాలనే విన్నపాలను
- పట్టించుకోవడం లేదన్న కవిత
- టీఎస్ జెన్‌కోను రంగంలోకి దింపడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్న

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల తీరు వల్ల తెలంగాణకే గర్వకారణమైన సింగరేణి సంస్థ తన అస్తిత్వాన్ని, ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలన్న విజ్ఞప్తులను పట్టించుకోకుండా... మణుగూరు పీకేవోసీపీ (ఖాఖాజా) బొగ్గు బ్లాక్ వేలం నిర్వహించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆమె ఆరోపించారు. సింగరేణి నేరుగా వేలంలో పాల్గొంటుందని పైకి ప్రకటించిన ప్రభుత్వం, తెరవెనుక మాత్రం టీఎస్ జెన్‌కోను పోటీలోకి తెచ్చేలా కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తోందని కవిత మండిపడ్డారు.



బొగ్గు తవ్వకాల్లో శతాబ్దాల అనుభవం, ప్రావీణ్యం ఉన్న సింగరేణి సంస్థకు పోటీగా.. ఎలాంటి అనుభవం లేని టీఎస్ జెన్‌కోను రేసులోకి దింపడం వెనుక ఉన్న మర్మమేమిటో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జెన్‌కో ద్వారా బొగ్గు బ్లాకులను దక్కించుకుని, ఆ తర్వాత అనుభవం లేదనే నెపంతో వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ఈ ముసుగు డ్రామా ఆడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. సింగరేణి భవిష్యత్తు, అభివృద్ధిపై కిషన్ రెడ్డికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా నేరుగా కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ వేలం పోటీ నుంచి టీఎస్ జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం తప్పించాలని డిమాండ్ చేశారు.

## భూకబ్జా కేసు.. పోలీసు విచారణకు హాజరైన తమ్మినేని

ఈ కేసు వివరాల్లోకి వెళితే... బతికున్న భూ యజమానిని చనిపోయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, ఒడిశాకు చెందిన ఒక మహిళను ఏకైక వారసురాలిగా తెరపైకి తెచ్చి కబ్జాకు కుట్ర పన్నిన వ్యవహారంలో తమ్మినేని సీతారాం (ఏ6), ఆయన భార్య వాణిశ్రీ (ఏ7), కొడుకు వెంకట శ్రీరామ్ చిరంజీవి నాగ్ (ఏ5) నిందితులుగా ఉన్నారు. కేసు నమోదైన వెంటనే ఆముదాలవలసలోని తమ నివాసం నుంచి ప్రైవేట్ వాహనంలో పరారైన తమ్మినేని కుటుంబం కోసం అప్పట్లో పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ముందస్తు బెయిల్ కోసం వీరు హైకోర్టును ఆశ్రయించగా... తమ్మినేని సీతారాం, ఆయన భార్య వాణిశ్రీలకు తాత్కాలిక మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరైంది. విచారణకు పూర్తిగా సహకరించాలని, దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని స్పష్టం చేస్తూ, సహకరించకపోతే బెయిల్ రద్దు చేస్తామని కోర్టు హెచ్చరించింది. ప్రధాన బెయిల్ పిటిషన్‌పై విచారణను ఆగస్టు 17కి వాయిదా వేసింది. అయితే, తమ్మినేని తనయుడు వెంకట శ్రీరామ్ చిరంజీవి నాగ్‌కు మాత్రం హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చడంతో ప్రస్తుతం ఆయన పరారీలోనే ఉన్నారు.

# పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం..

2024 నాటి చట్టానికి సవరణలు చేస్తూ రూపొందించిన ఈ కొత్త బిల్లులో అత్యంత కఠినమైన నిబంధనలను చేర్చారు. దీని ప్రకారం పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే దోషులకు గరిష్ఠంగా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అంతేగాక దోషుల ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని కూడా ఈ చట్టం కల్పిస్తుంది. ఈ తరహా కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. ఈ కోర్టులు మూడు నెలల వ్యవధిలోనే విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించాల్సి ఉంటుంది. ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కఠినమైన చట్టం తీసుకువస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ తర్వాత కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. నీట్ అక్రమాలు, ఇతర పరీక్షల్లో అవకతవకాలపైన జులై 20న 'కాక్‌రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఆధ్వర్యంలో ఢిల్లీలో 'సంసద్ చలో' పేరిట వందలాది మంది విద్యార్థులు భారీ నిరసన చేపట్టారు. ఈ ఆందోళన హింసాత్మకంగా మారడంతో పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జులై 25న తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజకీయ ఒత్తిడి, దేశవ్యాప్త నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన చట్టాన్ని తీసుకురావడం గమనార్హం.

## తూర్పు కనుమల్లో కొత్తగా గుర్తించిన అరుదైన మొక్క

పరిసరాల్లోని కంబకం కొండల్లో చేపట్టిన విస్తృత పరిశోధనలో ఈ మొక్క వెలుగుచూసింది. యూఫోర్బియేసి కుటుంబానికి చెందిన ఈ మొక్క, తనకు సామీప్యం ఉన్న 'క్రోటన్ అరోమాటికస్' జాతి కంటే భిన్నమైనదని శాస్త్రీయ విశ్లేషణలో నిర్ధారించారు. దీని బాహ్య ఆకృతి, పునరుత్పత్తి లక్షణాలు మరియు సువాసన వెదజల్లే ఆకుల ఆధారంగా దీనిని ఒక కొత్త జాతిగా శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. ఈ మొక్క అత్యంత పరిమిత ప్రాంతంలోనే లభ్యమవుతుండటం, దాని సహజ ఆవాసానికి ముప్పు పెరుగుతుండటంతో పరిశోధకులు దీనిని అంతరించిపోయే ప్రమాదం ఉన్న జాతిగా వర్గీకరించారు. ఈ ఆవిష్కరణ తూర్పు కనుమల అపార జీవవైవిధ్య సంపదను చాటిచెప్పడమే కాకుండా, ఈ ప్రాంతంలో మరిన్ని శాస్త్రీయ పరిశోధనలు, సంరక్షణ చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతోంది. ఉబ్బలమడుగు ప్రాంత పర్యావరణ ప్రాముఖ్యతను గుర్తించడంతో పాటు, సహజ వారసత్వాన్ని కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు ఈ నామకరణం నిదర్శనమని అటవీ శాఖ, ఉప ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనల్లో పేర్కొన్నారు.

# తెలంగాణలో 7,437 ఉద్యోగాలకు నోటిఫికేషన్




,437 పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి (ఖూూా=దీ) బుధవారం నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసింది. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ూాఖీ), ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్, జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఈ మేరకు టీఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. విభాగాల వారీగా ఖాళీల వివరాలు తాజా నోటిఫికేషన్ల ప్రకారం, అత్యధికంగా పోలీసు శాఖలోనే పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో 3,697 సివిల్ కానిస్టేబుల్, 1,052 ఆర్మ్‌డ్ రిజర్వ్ (ూా=) కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు 148 సివిల్ సబ్-ఇన్‌స్పెక్టర్లు (రా×), 14 రిజర్వ్ ఎస్సై (ూా=), 12 రిజర్వ్ ఎస్సై (ఽ+ూా), 3 రిజర్వ్ ఎస్సై (రాూా=-జూూా), 23 అసిస్టెంట్ ఎస్సై (ఖీూదీ), 24 పోలీస్ కానిస్టేబుల్ (రాూా=జూూా), 20 పోలీస్ కానిస్టేబుల్ డ్రైవర్ (ూూా), 7 పోలీస్ కానిస్టేబుల్ మెకానిక్ (ూూా) పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. రెండో నోటిఫికేషన్ కింద స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ూాఖీ) విభాగంలో 1,380 కానిస్టేబుల్, 44 ఎస్సై పోస్టులను భర్తీ చేయబోతున్నారు. ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ ఒ సివిల్ డిఫెన్స్ విభాగంలో 751 ఫైర్ ఫైటర్లు, 39 స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇక జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగంలో 14 డిప్యూటీ జైలర్ (పురుషులు), ఒక డిప్యూటీ జైలర్ (మహిళ), 196 వార్డర్ (పురుషులు), 12 వార్డర్ (మహిళ) ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. అభ్యర్థులకు కీలక సూచనలు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని టీఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్లలోని వివరాలను క్షుణ్ణంగా చదివి, అర్హతలను నిర్ధారించుకున్న తర్వాత అధికారిక వెబ్‌సైట్ ్ట్రజూతీఎ.ఱఅ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా, అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందే సివిల్ సర్జన్‌తో వైద్య పరీక్షలు చేయించుకుని, తాము నిర్దేశిత శారీరక, వైద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నామో లేదో నిర్ధారించుకోవాలని ఆయన హితవు పలికారు. దీనివల్ల తదుపరి దశలో నిరాశకు గురికాకుండా ఉండవచ్చని స్పష్టం చేశారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా దీ. Kotappa naidu S/OB.Naganna H-NO-201/32 (Sakunala ) village Orvakal (mandal) Kurnool (dist) 20-07-2026 నేను జిరాక్స్ కాపీల కోసం నందికొట్కూర్ ఆర్టీసీ బస్టాండ్ నుండి మా అన్నయ్య ఇంటికి వెళ్తుండగా అసలు రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రమాదవశాత్తు పోగొట్టుకున్నాను నా ఒరిజినల్ డాక్యుమెంట్స్ SRO జారీ చేసిన రిజిస్ట్రేషన్ నంబర్ 98/2007 మరియు1264/2017 గల రిజిస్ట్రేషన్ పత్రాలు ఎవరికైనా దొరికిన యడల ఈ కింది అడ్రస్ కు మరియు మొబైల్ నెం :9000820082 కు సంప్రదించి అంద చేయగలరు మరియు దీనిపై జరుగు క్రయవిక్రయాలు చెల్లనిరవని తెలియజేయడమైనది.

## పేద ముస్లిం మహిళలకు దుల్హన్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో దుల్హన్ పథకాన్ని పేద ముస్లిం మహిళలకు అమలు చేస్తూ, పదో తరగతి ఉత్తీర్ణత వంటి నిబంధనలు విధించడం జరిగింది. దీంతో అనేక మంది అర్హులైన పేద ముస్లిం మహిళలు ఈ పథకానికి దూరమయ్యారని ముస్లిం హక్కుల పోరాట సమితి ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా తెలిపారు. తదనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయంలో, ఇలాంటి నిబంధనలు లేకుండా పేద ముస్లిం మహిళలందరికీ దుల్హన్ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే, ఇప్పటివరకు ఆ హామీ అమలులోకి రాకపోవడం విచారకరం. కాబట్టి, ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకుని, పేద ముస్లిం మహిళలకు దుల్హన్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని ముస్లిం హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తోంది.

# వేదవ్యాస మహర్షికి ప్రత్యేక పూజలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గురుపూర్ణిమను పురస్కరించుకుని మత్స్యకార సంక్షేమ







సమితి నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో శ్రీ వేదవ్యాస మహర్షి జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటరాముడు దంపతులు, గౌరవ సలహాదారుడు మార్కెట్ లక్కబోయిన ప్రసాద్ దంపతులు, వేదవ్యాస డివిజన్--2 ఇన్‌చార్జి సుంకరి రాజు, రాష్ట్ర కన్వీనర్ శ్రీమతి అరుణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వేదవ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదవ్యాస మహర్షి భారతీయ సంస్కృతి, వేదాలు, పురాణాల పరిరక్షణకు చేసిన విశిష్ట సేవలను వక్తలు కొనియాడారు. గురువును దైవస్వరూపంగా భావించి ఆయన బోధించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక సందేశాలతో పాటు గురుపూజ నిర్వహించి భక్తులు ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పత్తికొండ బాలాజీ దంపతులు, ఉపాధ్యక్షులు రామ్మోహన్, ఉపాధ్యక్షురాలు సరస్వతి, ఖజాంచి రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఐకాన్ శివన్న, కార్యవర్గ సభ్యుడు దస్తపురి వెంకటరమణతో పాటు సమితి నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మత్స్యకార సంక్షేమ సమితి నంద్యాల జిల్లా కమిటీ తరపున జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటరాముడు దంపతులను, గౌరవ సలహాదారుడు మార్కెట్ లక్కబోయిన ప్రసాద్ దంపతులను, రాష్ట్ర కన్వీనర్ శ్రీమతి అరుణకుమారిని శాలువాలు కప్పి, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం భక్తిపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## గురు పౌర్ణమి సందర్భంగా యువనేత బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు

డోన్ పట్టణంలో గురు పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ





సందర్భంగా యువనేత బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి గారు డోన్ పట్టణంలోని శ్రీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆయన ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదాలు స్వీకరించి, అక్కడకు విచ్చేసిన భక్తులకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు గారు, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి గారు, జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్ గారు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ గారు, పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి గారు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు గారు, =జు రాజవర్ధన్ గారు, దినేష్ గౌడ్ గారు, చంద్రశేఖర్ గారు, మల్యాల శ్రీనివాస్ రెడ్డి గారు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన నివాస విద్యతో బాలికల సాధికారతకు కృషి చేయాలి.

- **బాలికల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించాలి.**
- **కేజీబీవీల్లో నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన భోజనం, భద్రత, పరిశు భ్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలి.**
- **జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కె జి బి వి) చదువుతున్న బాలికలకు నాణ్యమైన నివాస విద్యను అందించి, వారిని అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దేందుకు ప్రతి ఉపాధ్యాయుడు, అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపోవరింగ్ గర్ల్స్ త్రో క్వాలిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ అంశంపై జిల్లా విద్యాశాఖాధికారి, కేజీబీవీ ఇన్‌చార్జి జనార్దన్ రెడ్డి, కేజీబీవీ సీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ, వెనుకబడిన, ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన బాలికలు, చదువు మధ్యలో మానేసిన విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి విద్యార్థినికి సురక్షితమైన, సౌకర్యవంతమైన, ఆప్యాయతతో కూడిన నివాస వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు.

బాలికలను ప్రేమ, ఆప్యాయతలతో ఆదరించడంతో పాటు వారి తల్లిదండ్రులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. దీనివల్ల విద్యాసంస్థలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం, సానుకూల అభిప్రాయం పెరుగుతుందన్నారు. హాస్టల్‌లో విద్యార్థినులు ఎదుర్కొనే ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించేలా భరోసా కల్పించాలని ఆదేశించారు. కేజీబీవీ సూపర్వైజర్లు, ప్రిన్సిపాళ్లు విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు సమయానికి పరిశుభ్రమైన, పోషకాహారం కలిగిన భోజనం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కోడిగుడ్లు, చిక్కీలు తదితర ఆహార పదార్థాలను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సరఫరా చేయాలని, వంటకు ఉపయోగించే పదార్థాలను పరిశుభ్రంగా నిల్వ ఉంచాలని సూచించారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి కేజీబీవీలో పరిశు భ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్ పరిసరాలు, వంటగది, మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థినులకు స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి మౌలిక సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి కేజీబీవీలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని, అనుమతి లేని వ్యక్తులను హాస్టళ్లలోకి ప్రవేశించనివ్వకూడదని ఆదేశించారు. విద్యార్థినుల సంరక్షణ బాధ్యతలు నిర్వహించే సిబ్బంది ఫొటోలతో కూడిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ప్రతి తరగతికి ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, విద్యార్థినుల తల్లిదండ్రుల మొబైల్ నంబర్లను నమోదు చేసి వారితో నిరంతర సమన్వయం కొనసాగించాలని తెలిపారు. విద్యార్థినుల విద్యా ప్రగతి, హాజరు, ఆరోగ్య పరిస్థితి వంటి అంశాలను తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఉన్నత విద్యాభ్యాసం, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. చదువులో వెనుకబడిన బాలికలను గుర్తించి ప్రత్యేక శిక్షణ ద్వారా వారి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. జిల్లాలో టీనేజ్ గర్భధారణలు అధికంగా ఉన్న నేపథ్యంలో బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థినులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక ప్రణాళికతో బోధన కొనసాగించాలని, జిల్లాకు మరిన్ని "షైనింగ్ స్టార్" అవార్డులు వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీ సూపర్వైజర్లు, ప్రిన్సిపాళ్లు విద్యార్థినుల సంక్షేమం పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, నిర్లక్ష్యం వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష అధికారులు, విద్యాశాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల స్పెషల్ ఆఫీసర్లు, ప్రధానోపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిజమైన కామెడీ జాతి రత్నాలు వైసీపీ ఎంపీలు.

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నిజమైన కామెడీ జాతి రత్నాలు వైసీపీ ఎంపీలు అని, వాళ్లని చూసే సినిమా తీశారేమో అనిపిస్తుందని, వైసిపి ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వని వాళ్ళు, టీచర్లను మద్యం షాపుల దగ్గర కాపలా పెట్టిన వైసీపీ వాళ్ళు ఈరోజు నారా లోకేష్ గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని, ఎప్పుడు శవాలు దొరుకుతాయా ఎప్పుడు శవయాత్రలు చేద్దామా అని చూసే మీకు మేము చేస్తున్న అభివృద్ధి ఏమి కనిపిస్తుందిలే అంటూ, పేపర్ లీకేజీ బిల్లుపై వైసీపీ ఎంపీలు పారిపోతున్నారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరిఅన్నారు. బుధవారం భారత పార్లమెంట్లో వైసీపీ ఎంపీలు వైఖరిని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తీవ్రంగా తప్పుపట్టారు. పేపర్ల లీకేజీని అరికట్టే అత్యంత కీలకమైన బిల్లుపై సభలో మాట్లాడాలని కోరితే, వైసీపీ ఎంపీలు ఆ విషయాన్ని వదిలేసి తప్పించుకునే ధోరణితో ఇతర అంశాలపై మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతేకాకుండా జంతర్మాంతర్ వద్ద వివిధ పార్టీల ఎంపీలు నిరసనలకు మద్దతు తెలిపినప్పటికీ, వైసీపీ ఎంపీలు మాత్రం ఎందుకు మద్దతు ఇవ్వలేదని ఆమె ప్రశ్నించారు. ప్రస్తుతం ఏపీలో ఆందోళనలు చేస్తున్న వైసీపీ నేతలు కేవలం రాజకీయ నిరుద్యోగులుగా మారారని, ప్రజల సమస్యల కంటే వారి స్వార్థ రాజకీయాలే వారికి ముఖ్యమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో, పార్లమెంట్ బయట మీడియాతో ఎద్దేవా చేశారు.

# ఒక కుటుంబం హౌసింగ్ మ్యాప్ లో మరో కుటుంబం యాడ్ కావడాన్ని తొలగించాలి.

**తొలగించే యాప్ రాలేదని మున్సిపల్ కార్యాలయం చుట్టూ బాధితులను తిప్పుకుంటున్న మున్సిపల్ అధికారులు .**

**సిపిఐ పట్టణ సమితి నంద్యాల .**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలో అనేక కుటుంబాల హౌసింగ్ మ్యాప్ లో పక్క గ్రామాల వాళ్లు వార్డులో పక్కా ఇంటి వాళ్లు కలవడానికి నిరసిస్తూ ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కళ్యాణ్ బాయ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు, చాంద్ బాడ సిపిఐ శాఖ కార్యదర్శి ఎం హబీబ్ బేగ్, నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి ఎస్ హుస్సేన్నా, బయటిపేట సిపిఐ శాఖ కార్యదర్శి ఎస్ సాల మద్దిలేటి, ఆదర్శనగర్ సిపిఐ శాఖ కార్యదర్శి చాంద్బాషా ఉన్నారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అనేక కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. ఎందుకంటే గత కొన్ని సంవత్సరాల నుండి ఒక కుటుంబానికి సంబంధించిన హౌసింగ్ మ్యాప్ లో నంద్యాల పట్టణ చుట్టుపక్కల గ్రామాల కుటుంబాలు వార్డులలో ఉన్న చుట్టుపక్కల కుటుంబాలు కలవడం వలన ఆ రెండు కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నారు .తప్పు ఎక్కడ జరుగుతుందని విచారణ చేస్తే అవగాహన లేని ప్రభుత్వ అధికారులు సచివాలయ ఉద్యోగులు ఇంటి ఇంటి సర్వే పేరుతో వచ్చి కంప్యూటర్ నాలెజ్ లేకుండా ఇష్టం వచ్చినట్లు కంప్యూటర్లను వినియోగించడం వలన ఈ తప్పులు జరుగుతున్నదని తెలిసింది. మున్సిపల్ కార్యాలయం చుట్టూ బాధితులు కాళ్లు అరిగేలా తిరుగు అలసిపోతున్నారు మున్సిపల్ అధికారులు ఆ హౌసింగ్ మ్యాప్ లో కలిసిన కుటుంబాలను వేరు చేయడానికి ఆప్షన్ రాలేదని అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ సురవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో హౌసింగ్ మ్యాప్ బాధితులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మానియేల్, వెంకటేశ్వర్లు, బుజ్జి, రవి తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు..

పాణ్యం జులై 29 పల్లె వెలుగు : నైపుణ్య శిక్షణతో యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, శాంతిరాం కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందించడం తమ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య శిక్షణలు సర్టిఫికెట్ కోర్సులు ఉద్యోగ శిక్షలను యువత సద్వినియోగం చేసుకుని తమ ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరుచుకోవాలని కోరారు. ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించేందుకు నేషనల్ కెరీర్ సర్వీస్ జాబ్ మేళాలు, అప్రెంటిషిప్, నైపుణ్య శిక్షణలో వంటి అవకాశాలు అందిస్తోంది అన్నారు. విద్యార్థులు తమ అర్హతలను నమోదు చేసుకొని ప్రభుత్వ ఉపాధి సేవలను నియమించుకోవాలని కోరారు నిరంతర అభ్యాసం, సానుకూల దృక్పథం ఉద్యోగ విజయానికి కీలకమన్నారు. జిల్లా ఉపాధి నైపుణ్య అభివృద్ధి అధికారి సోమశివారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలు విద్యాసంస్థలు పరిశ్రమలు పరస్పర సహకారంతో నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి మెరుగైన కెరీర్ అవకాశాలకు మార్గం సుగమం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, కెరీర్ డెవలప్మెంట్ సెల్ డీన్ డాక్టర్ డేవిడ్ సుకీర్తి, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి సోమశివారెడ్డి,కోఆర్డినేటర్ డాక్టర్ సురేంద్రబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.




# నిజాయితీ చాటిన ఆటో డ్రైవర్



కర్నూలు కు చెందిన పి. రాధ (ఉపాధ్యాయురాలు), భర్త నారాయణస్వామి, ప్రస్తుతం డోన్ పట్టణంలోని పాతపేట జెడ్పీ హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం ఆమె డోన్ పట్టణంలో ఆటోలో ప్రయాణించిన అనంతరం తన హ్యాండ్ బ్యాగ్ను ఆటోలోనే మరిచిపోయారు. బ్యాగ్ను గుర్తించిన వెంకట నాయిని పల్లె గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మధు, టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు. పోలీసులు బ్యాగ్ను పరిశీలించి, దాని యజమానురాలు రాధ ని గుర్తించి, ఆమెకు అప్పగించారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ బాషా ఆటో డ్రైవర్ మధు నిజాయితీని అభినందించారు. సమాజంలో ఇలాంటి నిజాయితీ గల వ్యక్తులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొంటూ, విలువైన వస్తువులు లభించినప్పుడు సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించి బాధితులకు అందేలా ప్రజలు సహకరించాలని సూచించారు.

# బండి ఆత్మకూరులో ఘనంగా గురు పౌర్ణమి





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జులై 29 : గురు పౌర్ణమి సందర్భంగా బండి ఆత్మకూరులో బుధవారం సాయిబాబా ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. బాబాను భక్తిశ్రద్ధలతో పూజించి వ్రత భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురు పౌర్ణమి గురించి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. మనల్ని మంచిదారిలో నడిపించిన గురువులను కృతజ్ఞతలు చెప్పుకునే రోజుగా పేర్కొంటారు. గురు అంటే చీకటి నుండి వెలుగులోకి తీసుకొని వెళ్లేవాడు. పూర్ణిమ అంటే జ్ఞానంతో మన జీవితాన్ని వెలుగుమయం చేసిన పూజించే కార్యక్రమమే గురుపూర్ణిమ. వేదాలను రాసిన వేద వ్యాసుడు ఈరోజు పుట్టారు కాబట్టి వ్యాస మహర్షి జయంతిని కూడా నిర్వహిస్తారు. ఆయనే అందరి గురువులకు ఆది గురువుగా భావిస్తారు. అందుకే దీన్ని వ్యాస పూర్ణిమ అని కూడా అంటారు. గురుపౌర్ణిమ నాడే గౌతమ బుద్ధుడు తన శిష్యులకు మొదటి బోధన చేశాడని, మహా శివుడు సప్తఋషులకు యోగం నేర్పిన రోజు కూడా ఇదే రోజు అని పురాణాలు చెబుతాయి. ప్రత్యేకించి సాయిబాబాకు పౌర్ణమి అంటే చాలా ఇష్టం. పౌర్ణమి నాడు ఎవరైతే బాబాను పూజిస్తారు వారి కోరికలు నెరవేరుతాయని బాబా స్వయంగా చెప్పారని భక్తులు పేర్కొంటూ ఉంటారు. పౌర్ణమి చంద్రుడిలా బాబా మనసు కూడా చల్లగా ప్రశాంతంగా ఉంటుందని భక్తులను నమ్ముతారు. బాబాను పూజిస్తే మన జీవితం కూడా పూర్ణంగా సమస్యలు లేకుండా ఉంటుందని భక్తుల విశ్వాసం. ఈ కారణంగానే బండి ఆత్మకూరులో పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న సాయిబాబా గుడిలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. బాబా చిత్రపటానికి పూలమాలవేసి చిత్రపటాన్ని తీసుకొని మహిళలు ఈ ప్రాంతంలో ఊరేగించారు.

### స్థలం వివాదంలో వ్యక్తిపై హత్యాయత్నం: ఒకరికి తీవ్రగాయాలు

# పెద్దటేకూరులో దారుణం

నలుగురిపై కేసు నమోదు చేసిన ఉలిందకొండ పోలీసులు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో స్థల వివాదం కారణంగా ఓ వ్యక్తిపై కొడవలితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని పెద్దటేకూరు గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... పెద్దటేకూరు గ్రామానికి చెందిన పాలమూరీ విష్ణుమూర్తి (42) (తండ్రి శ్రీనివాసులు) కి, అదే గ్రామానికి చెందిన నాగరాజు, మధు, జయలక్ష్మి, లావణ్యలకు మధ్య 30 సెంట్ల స్థలం విషయమై కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో బుధవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో సదరు స్థలం విషయంలో వీరి మధ్య తీవ్రమైన గొడవ జరిగింది. ఆవేశానికి గురైన నాగరాజు, మధు, జయలక్ష్మి, లావణ్యలు ఎరుకలి కొడవలితో విష్ణుమూర్తిపై దాడికి దిగారు. ఈ దాడిలో విష్ణుమూర్తి అరచేతిపై తీవ్రమైన రక్త గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం నగరంలోని సహస్ర హాస్పిటల్కు తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నారు. బాధితుడు విష్ణుమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# రూ. 2.50 కోట్లతో సుద్దవాగు రక్షణ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం: మంత్రి టీ.జీ. భరత్

కర్నూలు ప్రజలకు త్వరలోనే హైకోర్టు బెంచ్





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీ.జీ. భరత్ స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి నిధులు సమీకరిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు.
బుధవారం నగరంలోని 23, 24 వార్డుల పరిధిలోని కేసీ కెనాల్ సమీపంలో సుద్దవాగు వద్ద రూ. 2.50 కోట్ల అంచనా వ్యయంతో 250 మీటర్ల పొడవున చేపడుతున్న రక్షణ గోడ నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేసీ కెనాల్లో లార్వా నివారణకు జీవ లార్విసైడ్ (డీ×) పిచికారీ ప్రక్రియను మంత్రి పరిశీలించారు. మలేరియా, డెంగ్యూ అరికట్టేందుకు దోమల లార్వా నిర్మూలన చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వరద సమస్యకు శాశ్వత పరిష్కారం అనంతరం మంత్రి భరత్ మాట్లాడుతూ.. నగరంలో వర్షాలు కురిసిన ప్రతిసారీ కేసీ కెనాల్, సుద్దవాగు పరిసర ప్రాంతాలైన శ్రీరామ్నగర్, లక్ష్మీనగర్లలో వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ఈ దశాబ్దాల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎన్నికల సమయంలో మాట ఇచ్చామని, అందులో భాగంగానే జలవనరుల శాఖ ద్వారా మొదటి విడతగా 250 మీటర్ల మేర రక్షణ గోడ నిర్మాణాన్ని ప్రారంభించామన్నారు. ఈ నిధుల మంజూరుకు సహకరించిన జిల్లా ఇన్చార్జి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణలకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు మరిన్ని నిధులు సాధించి సుద్దవాగుకు దశలవారీగా పూర్తి స్థాయిలో రక్షణ గోడ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వం వల్లే నేడు నగరంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని గుజరాత్, సింగపూర్ తరహాలో పారిశ్రామికంగా, ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తున్నారని, ప్రతీ కేబినెట్ భేటీలో పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, కర్నూలు ప్రజలు సుదీర్ఘకాలంగా ఆశిస్తున్న హైకోర్టు బెంచ్ త్వరలోనే ఏర్పాటు కాబోతోందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి స్వయంగా తనకు తెలియజేశారని మంత్రి భరత్ వెల్లడించారు. ప్రజా సౌకర్యార్థం సత్వర చర్యలు: మున్సిపల్ కమిషనర్ నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. భారీ వర్షాలు పడినప్పుడు నీటి ప్రవాహాన్ని అదుపు చేయడానికి సుద్దవాగు రక్షణ గోడ ఎంతో కీలకమని పేర్కొన్నారు. మంత్రి టీ.జీ. భరత్ ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు కావడంతో శ్రీరామ్నగర్ వంతెన నుంచి కేసీ కెనాల్ వరకు జలవనరుల శాఖతో సమన్వయం చేసుకుంటూ నాణ్యతా ప్రమాణాలతో పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రమణమూర్తి, జలవనరుల శాఖ ఎస్ఈ శైలేశ్వర్, ఎంఈలు బి. విజయరాజు, గిరిరాజ్, డీఈఈలు నరేష్, బి. శ్రీనివాసనాయక్, విజయకుమార్, ఏఈ జనార్ధన్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, సానిటరీ సూపర్వైజర్ రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్లు హుస్సేన్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# రుణరైతులు పంట బీమా చేయించుకోవాలి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జులై 29 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలోని పరమటూరు రైతు సేవ సహకార సంఘం ద్వారా కిసాన్ క్రెడిట్ కార్డు కింద పంట రుణాలు పొందిన రైతులు తమ సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన లేదా వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్ కింద తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని పరమటూరు సొసైటీ సహకార బ్యాంకు సీఈవో గోపాల్ తెలిపారు. బుధవారం సీఈఓ గోపాల్ మాట్లాడుతూ రుణాలు పొందిన రైతులు సమీప డీసీసీ బ్యాంకు, ప్రాథమిక ఆరోగ్య వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని సంప్రదించి వెంటనే పంట బీమా నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు. పంట నష్టాలు సంభవించినప్పుడు రైతులకు ఆర్థిక రక్షణ కల్పించడంలో పంట బీమా ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఇప్పటికే పంట బీమా చేయించుకున్న రైతులు తమ పంట బీమా అక్నాలెడ్జ్మెంట్ ప్రతిని సంబంధిత సహకార సంఘం సీఈఓకు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా రైతులందరూ వీలైనంత త్వరగా బీమా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# మహంకాళి ఆలయానికి కౌకుంట్ల జీవన్ రెడ్డి రూ.2 లక్షల విరాళం

నాగారం (పల్లె వెలుగు దినపత్రిక) నాగారం: కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కౌకుంట్ల జీవన్ రెడ్డి రాంపల్లి గ్రామంలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయ అభివృద్ధి పనులతో పాటు త్వరలో నిర్వహించనున్న బోనాల మహోత్సవాల ఏర్పాట్ల కోసం రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు. ఆలయానికి ఆయన అందించిన విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులు స్వీకరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, అమ్మవారి సేవలో భాగస్వామ్యం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు బోనాల మహోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు తన వంతు సహకారం అందించినట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు జీవన్ రెడ్డి సేవా భావాన్ని అభినందిస్తూ, శ్రీ మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ఆయన, వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.



# పులులే అడవులకు రక్ష..

## పులుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత






మహానంది, పల్లె వెలుగు అడవుల మనుగడ జీవవైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర కీలకమని, పులుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చలమ, నంద్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు నాగభూషణం, మురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలంలోని గాజులపల్లె, తిమ్మాపురం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల్లో అంతర్జాతీయ పులుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం వన విహారయాత్రకు తీసుకెళ్లి విద్యార్థులకు పులుల సంరక్షణ గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పులులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో పెద్దపులుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓలు నాగేశ్వరరావు, హైమావతి, ఎఫ్ ఎస్ ఓ లు విజయవర్ధన్, మద్దిలేటి స్వామి, పశు వైద్యులు డాక్టర్ శివానంద్, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు,ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, అటవీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయండి

మహానంది, పల్లె వెలుగు ఖరీఫ్ సీజన్లో ప్రత్యామ్నాయ పంటలైన మినుము, పెసర,



ఆముదం, నువ్వులు, కొర్ర, సజ్జ లాంటివి సాగు చేయాలని, ప్రతీ రైతు తప్పనిసరిగా ఈ-పంట, బీమా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి, ఉద్యానశాఖ అధికారి హరేంద్ర కోరారు. బుధవారం మహానంది మండలం బొల్లవరం, తమ్మడపల్లె గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..మొక్కజొన్న, మినుము, అరటి పంటలకు జులై 31, వరి పంటకు ఆగస్టు 15 లోగా బీమా నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన, వ్యవసాయ అధికారులు శ్రీనివాస్, భవ్య శ్రీ రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువలో కూటమి ప్రభుత్వం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 29: కూటమి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి పనులలో పాలుపంచుకుంటూ ఉందని, బండి ఆత్మకూరు మండలం క్లస్టర్ ఇంచార్జి లింగారెడ్డి పేర్కొన్నారు. రెండు సంవత్సరాల కూ టమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిన సంక్షేమ కార్యక్రమాలపై శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు లింగారెడ్డి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈర్నపాడు, సింగవరం, సోమయాజుల పల్లె గ్రామాలలో ఇంటింటా కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలోనూ సిమెంట్ రోడ్లను నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. కూ టమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కుటుంబంలో ఎంతమంది చదువుకునే విద్యార్థిని విద్యార్థులు ఉంటే అందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయడం జరిగిందని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కలిగించడం జరిగిందని అన్నారు. వయోభారం తో అల్లాడుతున్న వృద్ధులకు, వితంతు మహిళలకు, వికలాంగులకు పెన్షన్లను పెంపు చేసి ఇవ్వడం జరుగుతూ ఉందని అన్నారు. ఏళ్ల తరబడి రోడ్డు సౌకర్యాలకు నోచుకోని గ్రామాలకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో, పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రోడ్లను నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. గ్రామాలలో పనిచేస్తున్న బూత్ ఇన్చార్జీలు,కో యూనిట్ ఇన్చార్జీలు, గ్రామాలలో పర్యటించి ఇంటింటా ప్రచారం నిర్వహించి, ప్రభుత్వం అమలు చేసిన పథకాలను గురించి ప్రజలకు వివరించాలని లింగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి వెంకటరామయ్య,శంకర్ రెడ్డి, పిట్టం రామకృష్ణారెడ్డి బండి శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి,ప్రతాపరెడ్డి పిట్టం శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, ఓంకారం చైర్మన్ చెన్నారెడ్డి రామసుబ్బయ్య, నబి రసూల్, కలాం, బూత్ ఇంచార్జీలు రమేష్ రంగస్వామి శేఖర్ తో పాటు ఆయా గ్రామ పార్టీ ల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ గోల్ షాట్ బాల్ పోటీలకు ఎంపికైన తేజ నాయక్, జగదీశ్వరిని అభినందించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. భూటాన్‌లో





ఆగస్టు 24 నుంచి 27 వరకు నిర్వహించనున్న అంతర్జాతీయ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్లో భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికైన కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం గుడంబాయి తాండకు చెందిన తేజ నాయక్, నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామానికి చెందిన జగదీశ్వరిలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ప్రతిభతో అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడం జిల్లాలకు గర్వకారణమన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న యువతను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని, భూటాన్‌లో జరిగే పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తేజ నాయక్ చిన్ననాటి నుంచే గోల్ షాట్ బాల్ క్రీడపై ఆసక్తి పెంచుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ చాటుతూ అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు.
అదేవిధంగా జగదీశ్వరి కూడా జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భారత జట్టులో స్థానం సంపాదించడం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమన్నారు. ఇద్దరు క్రీడాకారులు నిరుపేద కుటుంబాలకు చెందినవారని, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహకారం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, స్పాన్సర్లు ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సమాజం నుంచి లభించే ప్రోత్సాహం మరింత మంది గ్రామీణ యువత క్రీడల్లో రాణించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# సమగ్ర పంట యాజమాన్యంతో లాభదాయకం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 29 :వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు



రైతులు మొగ్గు చూపాలని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. బండి ఆత్మకూరు మండలం భోజనం పరమటూరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరమటూరు గ్రామంలో జాతీయ వంట నూనె మిషన్- నూనె గింజలు ( ఎన్ ఎం ఓ యి - ఎస్) బ్లాక్ ప్రదర్శనలో సాగు చేసిన సోయా చిక్కుడు పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమై ప్రస్తుత వర్షాభావ పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ పలు కీలక సూచనలు చేశారు. జాతీయ నూనె గింజల మిషన్ పథకం కింద రైతులకు సోయా చిక్కుడు విత్తనాలను, జీవ నియంత్రణ ఎరువులు ట్రైకోడెర్మా విరిడి మరియు సూడోమోనాస్ రైతులకు పంపిణీ చేశారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం సాధారణం కంటే చాలా తక్కువగా నమోదైందని తెలిపారు. అలాగే జలాశయాల్లో తగినంత నీటి నిల్వలు లేకపోవడంతో వరి సాగును వీలైనంత వరకు తగ్గించాలని, అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు.వరి సాగును తగ్గించి తక్కువ నీటితో పండే పెసర్లు, మినుములు, సజ్జలు, కొర్రలు, మొక్కజొన్న, అముదం వంటి అరుతడి పంటలను సాగు చేయాలి,ప్రధాన పంటల్లో అంతర పంటలుగా పప్పుధాన్యాలను సాగు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో నష్టాలను తగ్గించుకోవచ్చునని తెలిపారు.అందుబాటులో ఉన్న నీటిని సాగు చేసిన పంటలకు రక్షక తడులుగా వినియోగించాలని అన్నారు. నిర్ణీత గడువులోగా ప్రతి రైతు వేసిన పంటలకు పంట బీమా చేయించుకోవాలని, దీని ద్వారా భవిష్యత్తులో పంటలు నష్టపోయిన రైతులు పంట నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని అన్నారు . బీమా కొరకు జూలై 31 వరకు,వరికి ఆగష్టు 15 వరకు అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు అందించే సాంకేతిక సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు పాటించాలి.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి ఆర్థిక నష్టాలను నివారించాలని రైతులను ఏఓ కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వెటర్నరీ డాక్టర్ అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ అంజలి, పరమటూరు సొసైటీ చైర్మన్ సాయిబాబా రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మి ప్రసన్న పలువురు రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారులు మరియు

# శాస్త్రవేత్తలు పంట పొలాలు పరిశీలన..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక గడివేముల మండలం గ్రంధి వేముల గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు మరియు శాస్త్రవేత్తలు గ్రామ రైతులకు చీవీజూ రా కార్యక్రమం మీద మీటింగ్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో



రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఎలినినో కారణంగా ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు సూచనలు చేయడం జరిగింది.
మీటింగ్ అనంతరం వివిధ పంటలను సందర్శించి రైతులకు సూచనలు తెలియజేయడం జరిగింది.

**ఏలినినో నుండి రైతులకు జాగ్రత్తలులి**

ఎలినినో కారణంగా వర్షాలు పడటం లేదు. జలాశయాలకు నీళ్లు రావడం లేదు. కావున రైతులు వరి పంటను వేసుకోవద్దని తెలియజేస్తున్నాము. వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ వర్షానికి పండే పంటలైన మినుములు, కంది ,కొర్ర, ఆముదాలు, సజ్జ పంటలను వేసుకోవాలి. వర్షం లేక వాడిపోతున్న పంటలను రక్షించుకోవడానికి పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు/ లీటరు లేదా 1919:19 5 గ్రాములు/ లీటరు ద్రవణాన్ని పిచికారి చేసుకోవాలి.

**రైతులందరూ పంటలకు బీమా చేయించుకోవాలి**

ఈ ఖరీఫ్ కాలంలో సాగు చేసిన పంటలకు తప్పకుండా పంట బీమా చేపించుకోవాలి. ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం లో వరి గ్రామం యూనిట్ గా, మొక్కజొన్న, మినుము, కంది, మిరప మండలం యూనిట్ గా, సజ్జ, కొర్ర, ఉల్లి, ఆముదం, జొన్న , జిల్లా యూనిట్ గా ఉన్నదని, వరికి ఎకరాకు 800/-, మొక్కజొన్న కు 660/-, కంది కి 400/- , మినుము మరియు జొన్నకు 190/-, సజ్జ మరియు ఆముదం పంటలకు 160/-, ఉల్లికి 450/- , మిరపకు 2880/- ప్రీమియం చెల్లించి రైతులు పంటల భీమా పథకం లో నమోదు చేసుకోవచ్చునని, అలాగే, వరికి ఆగస్టు 15వ తేదీ వరకు మరియు ఇతర పంటలకు జూలై 31 వరకు గడువు ఉన్నదని తెలిపారు. అలాగే వాతావరణ ఆధారిత భీమా పథకం లో వేరుశనగ, ప్రత్తి మరియు అరటి పంటలు పొందు పరచటం జరిగిందని , వేరుశనగ కు ఎకరాకు 560/-, ప్రత్తి కి 1600/- మరియు అరటికి 2750/- రూపాయలు ప్రీమియం గా చెల్లించి జూలై 31 వ తేదీలోగా రైతులు నమోదు చేసుకోవాలి.

**సబ్సిడీ లో మినుము విత్తనాల పంపిణీ:లి**

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించడానికి పల్స్ మిషన్లో భాగంగా ప్రభుత్వం సబ్సిడీ పై విబిఎన్ 9 రకం మినుములు సిద్ధంగా ఉన్నాయి. కావలసిన రైతులు సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, ఎన్ వెంకటేశ్వర్లు డి డి ఏ గంగాధర్ రావు గారు, శాస్త్రవేత్తలు మంజునాథ్ రవి ప్రకాష్ రెడ్డి ,సతీష్ బాబు , మండల వ్యవసాయ అధికారి జీకే. పవన్ కుమార్ , వ్యవసాయ విస్తరణ అధికారులు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ హబీబ్ భాష మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 29 ప్రస్తుతం ప్రభుత్వం నియమించిన జాతీయ కమిషన్లు



జరుగు పార్లమెంట్ వర్షాకాలపు సమావేశాలలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపియస్) జిల్లా అధ్యక్షులు యస్.దేవసహా యం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న లు డిమాండ్ చేశారు. బుధవారం "దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా పోరాట సంఘం" భాగస్వాములైన దళిత ప్రజా సంఘాల ప్రతినిధులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో సీట్లు పెంపుకై నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు ఆమోదం కై 131 వ రాజ్యాంగ సవరణ కోసం బిల్లు ప్రవేశపెడుతున్నప్పుడు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం 132 వ రాజ్యాంగ సవరణ చేస్తే తప్పేమిటని ప్రశ్నించారు.1956 లో సిక్కు మతం లోని దళితులకు, 1990 లో బౌద్ధమతంలోని దళితులకు ఎస్సీ హోదా కల్పించినప్పుడు క్రైస్తవ మతం మారిన దళితులు ఏ పాపం చేశారని ఆవేదన చెందారు. కేంద్ర అన్నియు దళిత క్రైస్తవులను ఎస్సీలుగా కొనసాగించాలని సిఫార్సులు చేశాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.4 శాతం ఉన్న అగ్రకులాలు మతం మారిన అగ్రకులాలు ఈ బీసీ, ఈ డబ్ల్యూ ఎస్ కింద 10 శాతం రిజర్వేషన్లను విద్యా,ఉద్యోగ రంగాలలో పొందుతున్నప్పుడు దళితులకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లలో మతంతో సంబంధం లేకుండా అనుభవించుకుంటామంటే కేవలం క్రైస్తవ మతాన్ని స్వీకరించినందుకు మాత్రమే నిరాకరించడం సామాజిక న్యాయ సూత్రాలకు విరుద్ధం అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ...2009 లో కాంగ్రెస్, 2019 లో టీడీపి,2023 లో వైసీపీ ఏకగ్రీవంగా అసెంబ్లీ తీర్మానాలు చేసి కేంద్రానికి నివేదించాయని తెలిపారు. ఎస్సీలకు మతం మారే మత స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వం,మత స్వాతంత్ర్యపు హక్కులను సూచించే ఆర్టికల్ 14,15,25 లు ఎందుకు ఉన్నాయే అర్థం కావడం లేదని ఆవేదన చెందారు. కుల వ్యవస్థ ఉన్నంతకాలం సామాజిక గుర్తింపులో అంతరాలు,ఆర్థిక అసమానతలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. కులం,కుల వివక్ష ఉన్నంతకాలం ఎస్సీ ఎస్టీ ఇతరులకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. మతానికి రిజర్వేషన్లకు ముడి పెట్టడం సరికాదని మండి పడ్డారు. దళితులు క్రైస్తవం, సిక్కు,బౌద్ధ,ఇస్లాం, జైన్ ఇతర మతాలలోకి వెళ్లినప్పటికీ వారి కులం పోలేదని,పేదరికం తొలగిపోలేదని,వారి సామాజిక హోదా పెరగలేదని అందుకే దళితులకు మతంతో సంబంధం లేకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న, అనుభవిస్తున్న ఆకలి, అవమానాలు, పేదరికం, వివక్ష, అణచివేత,సామాజిక బహిష్కరణలను దృష్టిలో పెట్టుకొని జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్ కేంద్రానికి సానుకూలంగా నివేదికలు సమర్పించాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరేకంటి భాస్కర్,బేడ,బుడగ జంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి,నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్, రిటైర్డ్ ఎల్.ఐ.సి. ఏ.ఓ.పరిగెల భాస్కర్, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు టీచర్ ఎరుకల కృష్ణ,ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి గంజహళ్ళి మహాదేవ్ మాదిగ,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.రాజు, కెవిపిఎస్ నాయకులు సప్పోగు తిమ్మన్న, గోనేగండ్ల కరుణాకర్,సుమాల అంతోని, కలుగొట్ల మాల రాజా రమేష్, సుమాల రాజు, గుంటెప్ప, పొనకల దిన్నే లక్ష్మన్న , చిలకలడోణ దానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈర్నపాడులో గ్లోబల్ టైగర్ డే

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 29: బండి





ఆత్మకూరుమండల పరిధిలో ఉన్న ఈ ర్నపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం గ్లోబల్ టైగర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. నంద్యాల టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ చైతన్యకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు అటవీశాఖ ఆధ్వర్యంలో పులుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. పులుల సంరక్షణ, అడవుల పరిరక్షణ, వన్యప్రాణుల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యత, తదితర అంశాలపై తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనపరిచిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఇచ్చి సత్కరించారు. విద్యార్థులతో వన్యప్రాణుల సంరక్షణపై గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా మాట్లాడుతూ పులుల సంరక్షణ, అంటే కేవలం పులులను కాపాడడం మాత్రమే కాదని, పులులకు ఆవాసమైన అడవులను, నీటి వనరులను రక్షింపబడితేనే, పులులు ఇతర వన్యప్రాణులు మనుగడ సాగించగలరని అన్నారు. అడవులు మనకు స్వచ్ఛమైన గాలి నీరు వాతావరణం, సమతుల్యత వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయని తెలిపారు. పులుల సంఖ్యను ప్రజలలో బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పొందించడమే గ్లోబల్ డే యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అడవుల సంరక్షణలో, యువతతో పాటు ప్రజాభాగ స్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో పాఠశాల సిబ్బంది, అటవీ శాఖకు చెందిన సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగరాజు, బీట్ ఆఫీసర్లు రాజేష్, ఫక్రుద్దీన్, ఎన్జీవో శ్రీధర్, అన్నెం ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డా. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద రోగులకు పూర్తిస్థాయిలో ఉచిత వైద్య సేవలు అందించాలి.

☛ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.

☛జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద అర్హులైన రోగులకు ఎలాంటి రుసుము వసూలు చేయకుండా అన్ని వైద్య సేవలను పూర్తిస్థాయిలో ఉచితంగా అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకానికి సంబంధించి జిల్లా డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ (డీడీసీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డియంహెచ్ఓ డా. వెంకటరమణ, డీసీహెచ్ఎస్ డా. ఓ. లలిత, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ రూపేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా భారీ మొత్తంలో నిధులు వెచ్చిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో పథకం కింద చికిత్స పొందే ప్రతి రోగికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని ఆసుపత్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్టీఆర్ వైద్య సేవ పరిధిలో చేరిన ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, రోగులకు అవసరమైన అన్ని వైద్య సేవలను నిబంధనల ప్రకారం పూర్తిగా ఉచితంగా అందించాలని ఆదేశించారు. రోగుల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా చికిత్స అందించడం ప్రతి ఎంప్యానెల్డ్ ఆసుపత్రి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. పథకం నిబంధనలు ఉల్లంఘించి పేదల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే సంబంధిత ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. అదేవిధంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద కన్సల్టేషన్, అవసరమైన వైద్య పరీక్షలు, అత్యవసర వైద్య సేవలు తదితర అన్ని సేవలను రోగులకు పూర్తిగా ఉచితంగా అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు.

# ఆర్టిస్ట్ రాముడుకి ఘన సన్మానం

నంద్యాల ప్రతినిధి. జూలై 29 . న్యూ పెయింటింగ్ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, నంద్యాల





వారి ఆధ్వర్యములో శ్రీరామ ఆర్ట్స్ అధినేత, ది నంద్యాల జిల్లా లెజండరీ ఆర్టిస్ట్... స్వర్గీయ చందా రామయ్య 6 వ వర్ధంతి సందర్భముగా ఆర్టిస్ట్ రాముడు కి చందా రామయ్య స్మారక పురస్కారం అవార్డ్ మరియు సన్మానము చందా రామయ్య కుటుంబ సభ్యుల సహకారముతో జరిగినది. ఇందులో భాగంగా పెద్దలకు, కమిటి మెంబర్స్ కి సన్మానము జరిగిది. ప్రెసిడెంట్ : ధనరాజు , ఆర్టిస్టలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. లయన్ చందా మోహన్, లయన్స్ సేవ అధ్యక్షులు సందీప్ కుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, జోన్ చైర్మన్ సోమశిల నాగరాజు, సభ్యులు పోలూరు జనార్దన్, కిరాణలాల్, మహేష్ పాల్గొన్నారు.

# గెలుపే మా గమ్యం

పల్లె వెలుగు:పసిడి నవ్వుల బాలలు ప్రగతి బాటల దీపాలు నేటి బాలలే రేపటి పౌరులు దేశ



భాగ్య విధాతలు చిరునవ్వుల తోటలు వారు చేతనైన శక్తులు వారు మంచిని పెంచే మార్గదర్శులు భావి భారత వారసులుధీర వీరుల పరేడు ఇది చిరుపిడికిల్ల గర్జన ఇది త్వైకాండో బాలల సైన్యం క్రమశిక్షణకి ప్రతిరూపం తెల్లనిదుస్తుల మెరుపులతో రంగుల బెల్టుల హంగులతో అడుగులో అడుగు కలుపుతూ ఆత్మవిశ్వాసం చూపుతూ రక్షించుకునే సత్తా వీరిది లక్ష్యాన్ని వీడే అలవాటు లేదు కళ్ళల్లో ఉంది.గెలుపు కాంతి గుండెల్లో ఉండి శాంతి కాంతి నేటి బాలల కవాతు ఇది రేపటి రక్షణ కోటి ఇది ప్రగతి పథాన సాగుదాం మీరు ధైర్యాన్ని మెచ్చుదాం బాలలను ప్రేమతో పెంచుదాం సన్మార్గంలో నడిపిద్దాం.దేశ భవిష్యత్తును కాపాడుదాం.నవ సమాజాన్ని నిర్మిద్దాం (లక్ష్మీ నగర్ పార్క్ లో పవర్ హౌస్ త్వైకాండో శిక్షణ సంస్థ నలందా నగర్ బ్రాంచ్ విదార్థుల త్వైకాండో ప్రదర్శన సందర్భంగా రాసిన కవిత) నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం హైదరాబాద్.

# ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ శంకుస్థాపన

**ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి,,**





ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 29 ఎమ్మిగనూరు సమీపంలోని బనవాసి వద్ద ఏర్పాటు కానున్న -ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ ఎమ్మిగనూరు మున్సిపాలిటీ ఎం ఐ జి లేఔట్ భూమి పూజ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు చైర్మన్ తో కలిశారు ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ ఎమ్మిగనూరు ప్రాంత అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని భావిస్తునాను,ఈ ప్రాంతంలో ఇప్పటికే నవోదయ విద్యాలయం, ఏపీఆర్ఎస్/ఏపీఆర్‌జేసీ విద్యాసంస్థలు, ఎంఎస్ఎంఈ ఉ టెక్స్‌టైల్ పార్క్, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, కృషి విజ్ఞాన కేంద్రం, సీమన్ ఫ్రోజన్ బుల్స్ స్టేషన్ వంటి కీలక సంస్థలు ఏర్పాటు కావడం వల్ల బనవాసి పరిసర ప్రాంతం విద్య, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రంగా ఎదుగుతోంది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులు, మున్సిపల్ అధికారి గంగిరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య ,బందే నవాజ్ ,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

# గురు పౌర్ణమి వేళ అంబాజీ--నింబాజీ దేవతలకు ఘన పూజలు

కీసర, జూలై 29: మేడ్చల్. కీసర మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో గురు పౌర్ణమి



సందర్భంగా గ్రామస్తులు తమ కులదైవాలైన శ్రీ అంబాజీ--నింబాజీ దేవతలకు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహించే ఈ పూజల్లో మహిళలు, పురుషులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ అంబాజీ--నింబాజీ దేవతల అనుగ్రహంతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని తెలిపారు. గురు పౌర్ణమి రోజున ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయమని పేర్కొన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామమంతా భక్తిమయ వాతావరణం నెలకొనగా, దేవతల కృపతో గ్రామంలో సుభిక్షం నెలకొని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుఖశాంతులతో జీవించాలని భక్తులు ప్రార్థించారు.

## పాణ్యం మండలంలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఇంటింటి ప్రచారం..

పాణ్యం జూలై 29 పల్లె వెలుగు : మండలంలోని గోరుకల్లు గ్రామపంచాయతీ సాబ్జహాన్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును పాణ్యం ఎమ్మెల్యే



గౌరు చరితా రెడ్డి,గ్రామ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,నంద్యాల రవికుమార్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారికి ఘన స్వాగతం పలికి, గ్రామ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై హర్షం వ్యక్తం చేశారు.అనంతరం కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సాబ్జహాన్ కొట్టాల, కొండ జూటూరు గ్రామాలలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారన్నారు.గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టనున్న ప్రజాహిత కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని,వాటి పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయరాం రెడ్డి, నంద్యాల రామ హుస్సేన్,మాజీ సర్పంచ్ నారాయణ ఇతర గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాఖాంబరిగా దర్శనమిచ్చిన కామేశ్వరి అమ్మవారు





మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారు శాఖాంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పలు రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు.ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డిచే వేద పండితులు రవిశంకర అవధాని వేద మంత్రాలతో శ్రీ చక్రానికి శాకాలతో సహస్రనామార్చనలు నిర్వహించి శాక నివేదనం,శాకహారతులు నిర్వహించారు. హైదరాబాద్ ఎల్ బి నగర్, కర్నూలు చెందిన దాతల సహకారంతో తెచ్చిన పలు రకాల కూరగాయలను అమ్మవారితోపాటు ఆలయ ప్రాంగణం అంతా అలంకరించారు. అమ్మవారి అలంకారం భక్తులను ఆకట్టుకుంది.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. లోక కళ్యాణార్థం ఈ పూజలను నిర్వహించినట్లు ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, వేద పండితులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీ అంటే వైసీపీలో డైరెక్ట్ స్కాం అండ్ క్రైమ్.

- డీఎస్సీ అంటే టీడీపీ లో డిస్టిక్ సెలక్షన్ కమిటీ.
- డీఎస్సీ ఉద్యోగాలు సృష్టించాలంటే టిడిపికే సాధ్యం.
- ఏపీ స్టేట్ కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.

ఆదోని (పల్లె వెలుగు): 2024 సార్వత్రిక ఎన్నికల్లో డీఎస్సీ ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాట ఇచ్చినారు మాట ప్రకారం 15 నెలలోనే డీఎస్సీ ఉద్యోగాలు దాదాపు 16 వేల పైగా ఇచ్చినారు, దేశంలో నిరుద్యోగులకు ఉద్యోగం సృష్టించాలంటే అది కేవలం విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మాత్రం సాధ్యం అంతేకాదు కానిస్టేబుల్ 6000 ఉద్యోగాలు ఇచ్చినారు ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థి పట్ల ఉపాధ్యాయుల పట్ల ఎంతో క్రమశిక్షణంగా నడుచుకుంటున్నారు, ఇది చూసి ఓర్చుకోలేక ప్రతిపక్ష హోదా లేని గొడ్డలి పార్టీ నాయకులు బురద చెల్లుతున్నారు, నిరుద్యోగుల పట్ల విశ్వాసం లేని నాయకులు ఈరోజు బయటికి వచ్చి ఉద్యోగం తీసుకున్న ఉపాధ్యాయుల కడుపు కొడుతున్నారు, డీఎస్సీ లో అన్యాయం జరిగిందని కోర్టుకు వెళ్ళినారు కానీ న్యాయస్థానం దీన్ని కొట్టేసింది అయినా సిగ్గు లేకుండా ఏదేదో మాట్లాడుతున్నారు, ఇది సరైన పద్ధతి కాదు, 2019 నుంచి 2024 వరకు ఒక్క డీఎస్సీ ఉద్యోగం కూడా



ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం చేసిన దుర్మార్గ పాలన వైసిపి పార్టీది కాదా, మన యువగళం నాయకుడు విద్యా మరియు ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడుతున్నారు ఎన్నో పెట్టుబడులు చేస్తున్నారు యువతకు ఉద్యోగాలు సృష్టించడంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది, ఇది చూసి గొడ్డలి పార్టీ నాయకులు తమ పార్టీ వైపు ప్రజలు చూడరని తెలుసుకొని తప్పుడు ప్రచారానికి నాంది పలుకుతున్నారు, ప్రజలు గోడ్డలి పార్టీ నాయకులను నమ్మే పరిస్థితిలో లేరు అని ఘాటుగా స్పందించారు, డీఎస్సీ లో అవక తవ్వకాలు జరిగాయని అపద్ధపు నిందలు వేయకుండా మన లోకేష్ చర్చకు బహిరంగంగా సవాలు విసిరినారు దమ్ముంటే మీ నాయకుడు సిద్ధమా వైసిపి గొడ్డలి పార్టీ నాయకులకు డైరెక్ట్ స్కామ్ అండ్ క్రైమ్ తప్ప ప్రజలకు మేలుకోరే ప్రయోజనాలు చేసినారా, పరదాలు లేకుండా బయటికి రాని మీ నాయకుడు ప్రజలకు మేలుకోరే పని ఎందుకు చేస్తాడు, ఈరోజు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదిస్తే స్వచ్ఛందంగా ప్రజల మధ్యనే ప్రజల కోసమే పనిచేస్తున్నారు, రాష్ట్రంలో గంజాయి కబ్జా స్కాము క్రీము తప్ప గొడ్డలి పార్టీకి ఇంకేం తెలుసు అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

# డాణపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్య.

- ఖాళీ బిందెలతో నిరసన తెలియజేసిన గ్రామ ప్రజలు.
- తాగునీటి పరిష్కరించాలని కోరుతూ కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం.

ఆదోని (పల్లె వెలుగు): స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినప్పటికీ ఒక దళిత కాలనీకి కనీసం త్రాగునీరు కూడా ప్రభుత్వాలు అందించడం లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న, కెవిపిఎస్ మండల నాయకులు చక్రవర్తి, అంజి విమర్శించారు. ఈరోజు కాలనీ మహిళతో కలిసి వారు సచివాలయం ముందు కాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీకి ఎంతమంది నాయకులు వచ్చి హామీ ఇచ్చినా ఇప్పటివరకు తాగునీటి సమస్య పరిష్కారం కాలేదని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అందరికీ త్రాగడానికి నీళ్లు వస్తున్నప్పటికీ మా కాలనీ పై మాత్రం తీవ్ర వివక్ష చూపుతున్నారని గతంలో ఎమ్మెల్యే పార్థ సారథి మా వీధికి వచ్చినప్పుడు అడిగినప్పటికీ ఆయన



కూడా పట్టించుకోలేదని అన్నారు. కాళీ బిందెను తీసుకొని డప్పులాగా కొడుతూ నవ్వి వెళ్లిపోయారు. ఈ మధ్యకాలంలోనే ఎమ్మెల్యే పార్థసారథి మా గ్రామానికి వచ్చిన సందర్భంలో మీరే చందాలు వేసుకొని త్రాగునీరు తెచ్చుకోవాలని ఉచిత సలహా ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విధంగా మాట్లాడితే మా సమస్య ఎలా పరిష్కారం అవుతుందని అన్నారు. ఇప్పటికైనా మన ఆదోనికి వస్తున్న నారా లోకేష్ మరియు కూటమి నాయకులు వెంటనే స్పందించి మా గ్రామానికి త్రాగునీరు అందించాలని లేనిపక్షంలో ఖాళీ బిందెలతో కాలనీ ప్రజలు, మహిళలందరూ రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు హెచ్చరించారు. అనంతరం వెల్ఫేర్ అసిస్టెంట్ వినతిపత్రం అందజేశారు.

# మత్తు పదార్థాల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి.

**యువతను మత్తు వ్యసనాల నుంచి కాపాడేందుకు క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టండి.**

**-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్‌తో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై కలెక్టర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల నియంత్రణపై క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న పరిస్థితులను విశ్లేషించి తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని పోలీసు, ఎక్సైజ్, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు అందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే మాదకద్రవ్యాల నియంత్రణలో ఆశించిన ఫలితాలు సాధించవచ్చన్నారు. యువతలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు, ఈగల్ బృందాలు, పోలీసు సిబ్బంది ద్వారా నిరంతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నందికొట్కూరు జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల మెగా పేరెంట్-టీచర్ సమావేశానికి శికారిపేటకు చెందిన పలువురు విద్యార్థినులు గైర్హాజరు కావడాన్ని జిల్లా కలెక్టర్ తీవ్రంగా పరిగణించారు. వారి గైర్హాజరుకు గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టి, ప్రతి ఇంటిని సందర్శించి విద్యార్థుల విద్యా పరిస్థితులపై నివేదిక సమర్పించాలని విద్యాశాఖ అధికారులను, అక్రమ మద్యం తదితర నిషేధిత కార్యకలాపాలపై వివరాలు సేకరించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. గత




నాలుగేళ్లలో 260 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 374 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. డ్రగ్ టెస్టింగ్ కిట్లు, ప్రత్యేక తనిఖీలు, కంబింగ్ ఆపరేషన్లు, పాఠశాలల పరిసరాల్లో నిఘా, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు ముమ్మరం చేశామని, బస్సు స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రైళ్లలో స్నిఫర్ డాగ్స్ సహాయంతో విస్తృతంగా తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాల సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ 1972కు తెలియజేయాలని ప్రజలను కోరారు.

ఎక్సైజ్ అధికారులు నాటుసారా, అక్రమ మద్యం రవాణాపై జీరో టాలరెన్స్ విధానంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలతో పాటు డీ-అడిక్షన్, పునరావాస చర్యలను కూడా చేపడుతున్నట్లు విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఖాదర్ బాషా, ఎస్డీపీఓలు, ఎక్సైజ్, విద్య, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదోనికి 'లోకేష్' ఆగమనం.. జనజాతరగా స్వాగతం!

**- అభినందనల వెల్లువ.. కోలాహలంగా హెలిప్యాడ్ ప్రాంగణం**
**- ఘనంగా ఆహ్వానించిన మంత్రి టి.జి.భరత్, కలెక్టర్, ఎస్పీ & కూటమి నాయకులు**







ఆదోని పల్లె వెలుగురాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి (హెచ్ఆర్డీ), ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదోని పర్యటన అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. బుధవారం ఆదోనికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు జిల్లా ఉన్నతాధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికాయి.

హెలిప్యాడ్ వద్ద కోలాహలం:

పర్యటనలో భాగంగా స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలిప్యాడ్ వద్దకు మంత్రి నారా లోకేష్ హెలికాప్టర్‌లో చేరుకున్నారు. హెలికాప్టర్ ల్యాండ్ కాగానే పరిసర ప్రాంగణమంతా నాయకులు, కార్యకర్తల ఈలలు, కేరింతలతో మారుమోగింది. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పోటీపడి మంత్రికి పూలబొకేలు అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు.

తరలివచ్చిన అధికారులు & ప్రజాప్రతినిధులు:

మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి, ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ జయనాగేశ్వర రెడ్డి ప్రముఖంగా ఉన్నారు.

కూటమి నేతల సందడి:

ఈ స్వాగత కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జోన్-5 ఇన్‌చార్జి పి. శ్రీనివాస రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, బోయ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, మాజీ ఎంపీ సంజీవ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ బాషా, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు పాల్గొన్నారు.

వీరితో పాటు ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి, మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జ్ సురేష్, ఆదోని జనసేన ఇన్‌ఛార్జ్ మల్లప్పలతో పాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వీకర్ సెక్షన్ కాలనీలో ప్రచార జోరు: '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం'

**● ఇంటింటికీ వెళ్తూ పథకాలపై అవగాహన కల్పించిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ ● ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: కార్పొరేషన్ చైర్‌పర్సన్ స్పష్టం ● ఘనంగా స్వాగతం పలికిన కల్లూరు వీకర్ సెక్షన్ కాలనీవాసులు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్ర ప్రజల సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పేర్కొన్నారు. బుధవారం కల్లూరు మండలం వీకర్ సెక్షన్ కాలనీలో నిర్వహించిన "2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా ఆమె విస్తృత ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు:

కాలనీలోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన రెండేళ్ల కాలంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చైర్‌పర్సన్ పార్వతమ్మ ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సమస్యలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్న





ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాలనీవాసుల ఆమె, వాటి పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు.

ఉత్సాహంగా పాల్గొన్న నేతలు, శ్రేణులు:

ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌ఛార్జ్ సుతారు రాఘవేంద్ర, సీనియర్ నాయకులు ఇమ్మానియేల్, యూనిట్ ఇన్‌ఛార్జ్ ఖాదర్ వలి, బూత్ ఇన్‌ఛార్జ్‌లు సుబ్బరాయుడు, వెంకటేష్, బాలకృష్ణ, అనిల్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత సిమ్ వెనుక ఉన్నది పెన్షన్ దొంగలే!

**బయోమెట్రిక్స్ కొట్టేసి.. 'తల్లికి వందనం' రూ.5.85 లక్షలు స్వాహా!**

**24 గంటల్లో మిస్టరీ వీడింది: జైలు పాలైన 'ఎయిర్టెల్' ఏజెంట్ల దగాకోరు ముఠా!**

**105 ఏటీఎం కార్డులు, ?5 లక్షల క్యాష్ జప్తు చేసిన కర్నూలు వన్ టౌన్ పోలీసులు**



పల్లె వెలుగు, కర్నూలు బ్యూరో: పేదల కడుపు కొట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆయుధంగా మార్చుకున్న ఘరానా దగాకోరుల ముఠా గుట్టు రట్టయింది! ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న 'తల్లికి వందనం' నిధులపై కన్నేసి, అమాయక మహిళల వేలిముద్రలతో లక్షల రూపాయలు నొక్కేసిన కిలాడీల ప్లాన్‌ను కర్నూలు వన్ టౌన్ పోలీసులు తుత్తునియలు చేశారు. ఫిర్యాదు అందిన కేవలం 24 గంటల్లోనే మెరుపు దాడి చేసి నిందితుల ముఠాను కటకటాల్లోకి నెట్టారు. వారి వద్ద నుంచి ఏకంగా 105 ఏటీఎం కార్డులు, రూ.5 లక్షల నగదుతో పాటు బయోమెట్రిక్ పరికరాలను స్వాధీనం చేసుకుని ఖాకీలు తమ మార్క్ చూపించారు.

'ఉచిత సిమ్' పేరుతో గాలం.. రహస్యంగా డిజిటల్ దోపిడీ!

పోలీసులు వెల్లడించిన కథనం ప్రకారం.. కర్నూలు చిత్తారి వీధికి చెందిన నూకల ఉపేంద్ర (26), ఎయిర్టెల్ ఉద్యోగి బోడేపాడు వీరారెడ్డి (38) ఇద్దరూ కలిసి సులభంగా డబ్బు సంపాదించేందుకు ఒక పథకం ప్రకారం వ్యూహం పన్నినట్లు తేలింది. కొన్ని నెలల క్రితం నగరంలోని గడ్డా వీధి, అలీ షేర్ బాగ్, చిత్తారి వీధి, ఖాదక్పురా తదితర ప్రాంతాల్లో "ఉచితంగా ఎయిర్టెల్ సిమ్ కార్డులు ఇస్తాం" అంటూ మైండ్ గేమ్ ఆడారు. ఉచితం అనగానే నమ్మిన అమాయక మహిళల నుంచి వేలిముద్రలు, ఐరిస్ స్కాన్, ఆధార్ వివరాలను పొందారు.

బాధితులకు ఏమాత్రం అనుమానం రాకుండా, వారి పేర్లతో 'ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్' ఖాతాలు తెరిచి, వాటి ఏటీఎం కార్డులను నిందితులే సొంతంగా ఉంచుకున్నారు. 'తల్లికి వందనం' పథకం డబ్బులు జమకాగానే, ఆ ఏటీఎం కార్డులతో నగరంలోని పలు కేంద్రాల నుంచి ఏకంగా రూ.5,85,000 నగదును బాధితులకు తెలియకుండానే డ్రా చేసుకుని జేబుల్లో వేసుకున్నారు.

సీసీటీవీల్లో చిక్కిన దోపిడీ దృశ్యాలు!

ఖాతాల్లో పడాల్సిన డబ్బులు మాయమవ్వడంతో బాధితురాలు షేక్ ముంతాజ్ వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించడంతో ఈ రాకెట్ బయటపడింది. కేసు (జతీ.చీశ: 74/2026) నమోదు చేసిన పోలీసులు రంగంలోకి దిగారు. సైబర్ సెల్ బృందం 5 ఏటీఎం సెంటర్ల సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించగా.. ఉపేంద్ర డబ్బులు డ్రా చేస్తున్న దృశ్యాలు స్పష్టంగా రికార్డయ్యాయి. పక్కా సాంకేతిక ఆధారాలతో ఇద్దరు కిలాడీలను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు.

రికవరీ చేసిన సొత్తు:

నగదు: ?5,00,000

ఏటీఎం కార్డులు: 105 (ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్, ఫినో)

పరికరాలు: 2 స్మార్ట్‌ఫోన్లు, 1 బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ డివైజ్

పోలీసు బృందానికి ఎస్పీ శభాష్!

అతి తక్కువ సమయంలో కేసును ఛేదించిన వన్ టౌన్ సీఐ జి. మారుతి శంకర్, సీసీఎస్ సీఐ పూల రామకృష్ణ, సైబర్ సెల్ సీఐ వై. ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ పి. హేమ శ్యామ్ సుందర్ మరియు వారి సిబ్బందిని కర్నూలు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

పోలీసుల హెచ్చరిక:

"ఉచిత సిమ్ కార్డులు, పెన్షన్లు, ప్రభుత్వ పథకాల ముసుగులో వచ్చే మోసగాళ్లను నమ్మి వేలిముద్రలు, ఆధార్ వివరాలు ఇవ్వవద్దు! మీ ఒక్క వేలిముద్ర మీ బ్యాంక్ ఖాతాను ఖాళీ చేసే ప్రమాదం ఉంది. ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి."

# కూటమి పాలనలో ప్రతి ఇంటా ఆనందం..

**స్టేట్ అగ్రికల్చర్ డైరెక్టర్ ఒడ్డు లక్ష్మీదేవి..**



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు డోర్ టు డోర్ కార్యక్రమం పెసర వాయి గ్రామంలో గ్రామ టిడిపి నాయకురాలు ఒడ్డు లక్ష్మీదేవి ఈ కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన 'డోర్ టు డోర్' ప్రచార కార్యక్రమం నిర్వహించి ఆమె ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడారు.అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ప్రజాదరణ పొందుతోందన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, దీపం-2 పథకం కింద ఉచిత సిలిండర్లు, స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం, ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15,000 సాయం, అన్నదాత సుఖీభవ, పేదలకు ఇళ్లు, ఎన్టీఆర్ వైద్యసేవలు వంటి ప్రతి ప్రతిష్టాత్మక పథకం నేరుగా లబ్ధిదారులకు చేరుతోందని కరపత్రాలు పంచుతూ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రవేశాలలో చేరేవిద్యార్థులతో స్నేహభావంగా ఉండాలి.

**- బాలికలతో మాట్లాడుతున్న ఎంఈఓ మనోహర్రెడ్డి.**

పాఠశాల, కళాశాలలో నూతనంగా ప్రవేశాలు పొందే విద్యార్థులతో స్నేహ భావంగా వసతి



గృహాల్లో చేరిన పాత విద్యార్థులు నూతనంగా వసతి గృహాల్లో చేరిన వారికిఇంటి బెంగ ఉంటుందని అటువంటి వారితో తోటి విద్యార్థులు స్నేహభావంతో ఉండాలని మండల విద్యాధికారి మనోహర్ రెడ్డిఅన్నారు. బుధవారం ఆయన అమ్మిరెడ్డినగరంలోని కేజీబీవీని సందర్శించారు. విద్యార్థులు చుదువు పట్ల ఎలాంటి ఒత్తిడికి గురికావద్దన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. కొత్తగా ఇంటర్ చేరిన విద్యార్థులు 6నుంచి 10వ తరగతుల విద్యార్థులకు సీనియర్లు కావచ్చుని, కానీ వారికి మాత్రం హాస్టల్ ఏదోలా ఉంటుందని కావున పాత విద్యార్థులు తల్లిదండ్రుల బెంగను దూరం చేయాలన్నారు. గత రెండేళ్లుగా పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు చెప్పారు. విద్యలోనే కాకుండా క్రీడల్లో కూడా మంచి ప్రతిభకనబరుస్తూ పథకాలుసాధిస్తున్నారన్నారు అన్నారు, కస్తూరిబా పాఠశాలలోవిద్యార్థులకు మంచి వసతులు ఉన్నాయని రికార్డుల నిర్వహణ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 రామచంద్రయ్య. ఉపాధ్యాయులు,ఇన్చార్జీఎస్ ఓ ఉమాదేవిబాలికలుసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాలతో గురుపౌర్ణమి వేడుకలు





దొర్నిపాడు జూలై 29 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలో బుధవారం అన్నదాన కార్యక్రమాలతో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలనుభక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు దొర్నిపాడులో కొలువైన సాయిబాబాను దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే శివారులోని కాశీరెడ్డినాయన ఆశ్రమం నందు గీతా పారాయణం, భగవద్గీత కార్యక్రమాలతో గురుపౌర్ణమి వేడుకలను ప్రారంభించారు చాకరాజువేముల,అమ్మిరెడ్డినగరం, రామచంద్రాపురం గ్రామాల్లో పూజల అనంతరం భక్తులకు భోజన వసతిని ఏర్పాటు చేశారు.

## బిలకల గూడూరులో గ్రామంలో టిడిపి డోర్ టు డోర్ కార్యక్రమం.

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో



తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గౌరు చరితా రెడ్డి ఆదేశాల మేరకు గడివేముల మండల తెదేపా ప్రధాన కార్యదర్శి షేక్ నజీర్ అహ్మద్ ( వలి) గారి ఆధ్వర్యంలో ఒకటో నెంబర్ బూత్ 326 లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ బూతులో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని సభ్యులతో తెలుసుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ , 4000 రూపాయలు, ఇచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వానిదే, స్త్రీలకు ఉచిత బస్సు, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం, రైతుల కోసం రైతు భరోసా నిధులు 20,000 చొప్పున ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని తెలిపారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రధాన కార్యదర్శి షేక్ నదీర్ అహ్మద్ తెలిపారు ఈ కార్యక్రమంలో షఫీ షేక్ ముజ్బుల్ మరియు మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బనగానపల్లె నియోజకవర్గ నాయకుల సమావేశం

కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ :- అవుకులో జూలై 31వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ కమిటీ సమావేశం జరుగుతుంది. ఈ



సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా అధ్యక్షులు కే రాధాకృష్ణ హాజరుకానున్నారు. కావున బనగానపల్లె,నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల, ఆవుకు, సంజామల, కోవెలకుంట్ల మండలాల సిపిఐ శాఖ కార్యదర్శులు ప్రజాసంఘాల ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. అని అవుకు సీపీఐ పార్టీ నాయకులు,ఈసమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ అవుకు నాయకులు అందే, రమేష్, పుల్లయ్య,సునీల్, సాయినాథ్,అలాగే అవుకు మండల రైతు సంఘం నాయకులు మద్దిలేటి, నాగేష్, రామాంజనేయులు, పెద్దరాజు, రామచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల శ్రీ సాయినాథ్ ఆలయంలో భక్తి పారవశ్యంలో గురుపౌర్ణమి వేడుకలు.

కొలిమిగుండ్ల (జూలై 29పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్:- విడి రాజగోపాల్ ఆధ్వర్యంలో, రామకృష్ణ సారథ్యంలో సాయిబాబా గుడి ఆలయంలో ప్రత్యేక పూజలు -- భారీగా తరలివచ్చిన భక్తులు వివరాల్లోకి వెళితే కొలిమిగుండ్లలోని సాయినాథ్ ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విడి రాజగోపాల్ ఆధ్వర్యంలో, రామకృష్ణ సారథ్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా,సాయినాథునికి ప్రత్యేక అలంకరణలు చేసి, వేద మంత్రోచ్చారణల మధ్య అభిషేకాలు, అర్చనలు, గురుపూజ, హారతులు నిర్వహించారు. అనంతరం భక్తులకుతీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువు చూపిన మార్గంలో నడుస్తూ మానవ సేవే మాధవ సేవ అనే భావనతో జీవించాలని వక్తలు సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు విశేషంగా కృషి చేశారు.



## కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలి,

### గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న,,





నందవరం పల్లె వెలుగు జూలై 29 ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలంలో కనక వీడు గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్న గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం , అన్నదాత సుఖీభవ, గ్రామంలో సిసి రోడ్లు కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు వచ్చిన తర్వాత అభివృద్ధి చేసి చూపిచ్చిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డీలర్ మునిస్వామి, దుబ్బన్న, నరసింహులు, మనకన్నా, మోజెస్, అశోక్ ,దేవదాస్ పురుషోత్తం, రమేష్, లక్ష్మన్న, ఈరన్న తదితరులు పాల్గొన్నారు

## వన్యప్రాణులను సంరక్షించుకోవడం మన బాధ్యత



కొత్తపల్లి - అటవీ ప్రాంతంలో జీవించే వన్య ప్రాణులను సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని ఫారెస్ట్ సెక్షన్ అధికారులు జ్యోతి స్వరూప్, రాంబాబు లు సూచించారు. బుధవారం అంతర్జాతీయ పులి దినోత్సవం మండల కేంద్రంలో నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ రాజరాజేశ్వరి హై స్కూల్ విద్యార్థులతో పాఠశాల నుండి బస్టాండ్ వరకు పులుల సంరక్షణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులులు గత దశాబ్ద కాలం నుంచి అంతరించిపోయే దశకు వచ్చాయని వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. అటవీ ప్రాంతంలో వీటిని సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆవాసాల నష్టం, వాతావరణ మార్పు, వేట, అక్రమ వేట వంటి అనేక కారణాలవల్ల పులుల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పట్టిందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరం పనులను కాపాడుకునేందుకు ముందుకు రావాలని సూచించారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ ,,,,,,





నందవరం పల్లె వెలుగు జూలై 29 మండల కేంద్రమైన నందవరం నందు నాన్ భవిత కేంద్రంనకు సంబంధించి మండల ప్రాథమిక పాఠశాల (స్పెషల్ ) నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో నాన్ భవిత విద్యా కేంద్రమునకు సంబంధించి దివ్యాంగ విద్యార్థులకు మండల విద్యాధికారి 2 రఘునాథ్ చేతుల మీదుగా దివ్యాంగ పిల్లలకు ప్రభుత్వం అందించిన ఉచిత ఉపకరణములు అందజేశారు. ఇందులో కంటిచూపు ఉపకరణాలు ఒకరికి, చెవిటి ఉపకరణాలు ఇద్దరికీ, మానసిక వికలాంగు ల ఉపకరణములు ముగ్గురికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రఘునాథ్ 2, స్పెషల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు లు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, ఉపకరణములను, వికలాంగుల తల్లిదండ్రులు వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు వారిపై వివక్షత చూపకుండా ప్రశాంత వాతావరణంలో వారిని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి 2 రఘునాథ్, ప్రాథమిక పాఠశాల (స్పెషల్) ఎండీ శ్రీనివాసులు, సిఆర్ఎంటి ఉరుకుందు, ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, నాగరాజు, నరసన్న, గౌతమి ప్రియదర్శిని, నాన్ భవిత కేంద్రం ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, ప్రశాంత్ కుమార్ తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

## నంద్యాల జిల్లా పోలీసులకు ప్రత్యేక మెడిటేషన్ శిక్షణ కార్యక్రమం.

### ఒత్తిడిని అధిగమించి సమర్థవంతమైన విధి నిర్వహణకు ధ్యానం ఎంతో అవసరం.







పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల పట్టణంలోని స్థానిక రామకృష్ణ పీజీ కళాశాలలో నంద్యాల జిల్లా పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ సహకారంతో, రిటైర్డ్ డీజీపీ ఆదిత్య ఆర్య, ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక మెడిటేషన్ శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా రిటైర్డ్ డీజీపీ ఆదిత్య ఆర్య, ఐపీఎస్ మాట్లాడుతూ.... పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, ఎస్కార్ట్ డ్యూటీలు, గార్డ్ డ్యూటీలు, వీఐపీ భద్రత, నేరాల నియంత్రణ, ప్రమాదాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తారని తెలిపారు. ఇలాంటి నిరంతర విధుల కారణంగా పోలీసులు శారీరకంగా, మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురయ్యే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.

పోలీసు సిబ్బంది ఒత్తిడిని సమర్థవంతంగా అధిగమించి ప్రశాంతమైన మనస్సుతో విధులు నిర్వహించేందుకు ధ్యానం ఒక ఉత్తమ సాధనమని ఆయన వివరించారు. ప్రతిరోజూ కొద్దిసేపు ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మెరుగుపడుతుందని, కోప నియంత్రణ, భావోద్వేగ సమతుల్యత పెంపొందుతాయని తెలిపారు.

జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బందికి ధ్యాన విధానాలను ప్రత్యక్షంగా నేర్చుకోవడం జరిగిందని, వాటిని దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. పోలీసు సిబ్బంది శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ధ్యాన శిక్షణను ఆసక్తిగా అభ్యసించి, ఇటువంటి కార్యక్రమాలు పోలీసు సిబ్బంది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, విధి నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిజిపి తో పాటు జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్. ఖాదర్ భాష , ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ చిన్ని కృష్ణ , ఎ ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు , రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి ,జిల్లా పోలీసు అధికారులు, వివిధ విభాగాల పోలీసు సిబ్బంది, శిక్షకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఏపీలో యు.ఏ.ఈ ఫుడ్ క్లస్టర్- రైతన్నలకు గ్లోబల్ మార్కెట్.!

**(ఎస్ ఎం బాషా,ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్)**

ఆంధ్రప్రదేశ్ పల్లె వెలుగు :- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ,ఉద్యానవన రంగాలు సరికొత్త విప్లవానికి నాంది పలుకుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి విజనరీ లీడర్‌షిప్‌కు నిదర్శనంగా..దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికపై విత్తిన ప్రతిపాదనలు కేవలం నెలల వ్యవధిలోనే అమరావతి వేదికగా కార్యరూపం దాల్చాయి. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యు ఏ ఇ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు ఎమిరేట్స్ ప్రభుత్వం పూర్తి అంగీకారం తెలిపింది. ఈ మేరకు యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం సచివాలయంలో సీఎం చంద్రబాబుతో ప్రత్యేకంగా భేటీ అయి ఒప్పందాన్ని ఖరారు చేసింది.

***ఈ బృహత్తర ప్రాజెక్ట్ రాకతో ఏపీలోని అన్నదాతలకు, ముఖ్యంగా ఉద్యాన రైతులకు మహర్దశ పట్టనుంది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో***



***పండే మామిడి, అరటి, కోకో వంటి పంటలకు గ్లోబల్ మార్కెట్‌తో నేరుగా అనుసంధానం ఏర్పడనుంది. పంట సేకరించడం నుంచి ఎగుమతి చేసే వరకు సమగ్ర వాల్యూ చైన్‌ను ఈ క్లస్టర్ ద్వారా నిర్మిస్తారు. అత్యాధునిక కోల్డ్ స్టోరేజెస్, ప్రాసెసింగ్ యూనిట్లు, గ్లోబల్ ప్యాకేజింగ్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం ద్వారా ఏపీ ఉద్యాన ఉత్పత్తులు నేరుగా అరబ్ దేశాల మార్కెట్లకు చేరుకోనున్నాయి.***

ఆహార శుద్ధి రంగానికే పరిమితం కాకుండా..ఫుడ్ సెక్యూరిటీ, అధునాతన లాజిస్టిక్స్, పోర్టు-ఎయిర్‌పోర్టు ఆధారిత రవాణా మౌలిక వసతులలో ఏపీ -- యు ఏ ఈ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దీనిద్వారా రాష్ట్రంలో వేలాది మంది గ్రామీణ యువతకు కొత్తగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, దళారుల ప్రమేయం లేకుండా రైతులకు అంతర్జాతీయ స్థాయి గిట్టుబాటు ధర దక్కనుంది. అంతర్జాతీయ ఒప్పందాలు అంటే కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ఇంత వేగంగా క్షేత్రస్థాయికి తీసుకొచ్చి పెట్టుబడులను ఆకర్షించడంలో కూటమి ప్రభుత్వం తన ముద్రను మరోసారి నిరూపించుకుంది.

## ప్రాచీన సంగమేశ్వరాలయంలో ఆషాడ శుక్ల పౌర్ణమి పూజలు

కొత్తపల్లి - సప్త నది సంగమతీరంలో, కృష్ణానది ఒడ్డున వెలిసిన ప్రాచీన సంగమేశ్వరాలయంలో బుధవారం ఆషాడ శుక్ల పౌర్ణమి, గురు పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు సంగమేశ్వర స్వామి కి పూజలు జరుపుకున్నారు. ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామ శర్మ గర్భాలయంలోని వేపదారు శివలింగం కు పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సంగమేశ్వర స్వామిని ఉంచుకున్నారు. ముందుగా నది జలాలలో పుణ్య స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో వేపదారు శివలింగానికి కుంకుమార్చన, పుష్పార్చన, బిల్వార్చన, మహా మంగళహారతి వంటి విశేష పూజా క్రతువులను నిర్వహించారు. అదేవిధంగా ప్రాంగణంలోని వివిధ దేవతామూర్తుల విగ్రహాల వద్ద దీపాలను వెలిగించి భక్తులు ప్రత్యేక పూజలను జరుపుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో సంగమేశ్వరాలయంలో పండుగ వాతావరణం నెలకొంది.

---